ప్రజాశక్తి
బుధవారం 20 నవంబర్ 2024
8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

పిల్లల పండగ అదిరెన్...

- ఉత్సాహంగా విశాఖ బాలోత్సవం ప్రారంభం
- సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్న చిన్నారులు



విశాఖ బాలోత్సవం ప్రారంభంలో మాట్లాడుతున్న రామబ్రహ్మం, చిత్రంలో ఎంవిఎస్.శర్మ తదితరులు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్

విశాఖలో బాలల పండగ ఉత్సాహంగా ప్రారంభమైంది. ఆట, పాటలు, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో చిన్నారులు ఆకట్టుకున్నారు. సెయింట్ ఆంథోనీ ప్రైమరీ పాఠశాలలో పిల్లల మర్రి రఘు అధ్యక్షతన ఏర్పాటుచేసిన విశాఖ బాలోత్సవాన్ని ముఖ్య అతిథిగా వచ్చిన కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత బేతవోలు రామబ్రహ్మం ప్రారంభించారు. విశాఖ బాలోత్సవం చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. పిల్లల కోసం ఇంత పెద్ద కార్యక్రమం చేయడం, వేలాదిమంది విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవటం చాలా మంచి విషయం అన్నారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ పిల్లలు దేనినైనా సూక్ష్మంగా గ్రహిస్తారన్నారు. ఆటలు, పాటలు, రక రకాల ఆర్ట్ ఫార్మ్స్ ఇష్టపడతారని, అటువంటి వాటికి విశాఖ బాలోత్సవం వేదిక అయ్యిందని తెలిపారు. పిల్లలకి బాల్యంలో ఇటువంటి కార్యక్రమాలు అనేవి చాలా అవగాహన పెంచడానికి, అవకాశాలు ఇవ్వడానికి ఉపయోగపడతాయని చెప్పారు పిల్లలు ఎలా ఉండాలో అన్నది కథ ద్వారా వివరించారు. మరో అతిథి డాక్టర్ పీకే జోష్ మాట్లాడుతూ, మార్కుల కోసమే చదువు ఉంటున్న సమయంలో పిల్లలకు ఇటువంటి కార్యక్రమాలు చాలా అవసరం అన్నారు పిల్లల్లో నైతిక విలువలను పెంపొందించే విషయాలను కూడా పరిశీలించాలని ఆయన కోరారు. ఫాదర్ రత్న కుమార్ మాట్లాడుతూ, విశాఖలో ఉన్న బాలలను ఒక చోటికి చేర్చి ఇన్ని కార్యక్రమాలు చేయటం, ఈ కార్యక్రమానికి తమ స్కూల్ వేదిక కావడం ఆనందంగా ఉందన్నారు. బాలోత్సవం సెక్రటరీ జి.రాజేశ్వరరావు మాట్లాడుతూ, 120 పాఠశాలలు నుంచి దాదాపుగా ఎనిమిది వేలమంది విద్యార్థులు పేర్లు రిజిస్టర్ చేసుకున్నారని తెలిపారు. ఉపాధ్యక్షులు కె.రమాప్రభ మాట్లాడుతూ మొత్తం మూడు రోజులు 84 సాంస్కృతిక, ఈవెంట్స్ జరుగుతాయని తెలిపారు. మొత్తం 100 మంది జడ్జీలు

మిగతా 2లో..

ప్రదర్శనలిస్తున్న విద్యార్థులు

న్యాయ విద్యార్థినిపై గ్యాంగ్ రేప్

వార్త మెయిన్‌లో....

రికవరీ మేళా

చోరీ సొత్తు స్వాధీనం బాధితులకు అందజేత

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖ పోలీస్ కమిషనరేట్‌లో అక్టోబర్ నెల రికవరీ మేళాను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రాత బాగ్చి మాట్లాడుతూ అక్టోబర్ నెలలో 116 కేసులు నవోదయ్యాయని, 72 కేసులను విజయవంతంగా చేధించామని, 102 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. చోరీ కాపాడిన సొత్తులో రూ.45,77,520 విలువగల వస్తువులను, రూ.42,75,000 విలువ గల 285 మొబైల్ ఫోన్లు రికవరీ చేసినట్లు వివరించారు. రికవరీ చేసిన వస్తువులను మేళా ద్వారా బాధితులకు అందజేస్తున్నట్లు తెలిపారు. అక్టోబర్ నెలలో రికవరీ చేసుకున్న సొత్తులో 742.97 గ్రాముల బంగారం, 326.48 గ్రాముల వెండి, రూ.2,88,370 నగదు, 20 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు, ఒక ట్రంక్ లారి, 298 మొబైల్ ఫోన్లు, ఒక ల్యాప్‌టాప్, 8 బ్యాటరీలు ఉన్నాయని పేర్కొన్నారు.

26న కార్మిక, కర్షక ప్రదర్శనలో పాల్గొనండి

వార్త 2..

ప్రణాళికాయుతంగా ప్రజాసేవ

వార్త 3లో..

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి

వార్త 3లో..

తాను మరణించి... నలుగురికి జీవన దానం

వార్త 4లో..

విశాఖ డెయిరీ అవినీతిపై విచారణ చేపట్టాలి

మంత్రి అచ్చెన్నాయుడుకు సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి లేఖ

ప్రజాశక్తి- అనకాపల్లి

విశాఖ డెయిరీ అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టి, పాలరైతుల ఆస్తులను కాపాడాలని, విశాఖ డెయిరీ, హెరిటేజ్, అమూల్‌లు పాడి రైతులకు తగ్గించిన పాల సేకరణ ధరను వెంటనే పునరుద్ధరించాలని, ఈ రెండు అంశాలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని కోరుతూ వ్యవసాయం, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడిపరిశ్రమల అభివృద్ధి శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం లేఖ రాశారు. ఉమ్మడి విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో వ్యవసాయం తరువాత ప్రధాన జీవనాధారం పాడి అని తెలిపారు.. ఈ జిల్లాల పరిధిలోని దాదాపు 3500 గ్రామాలకు చెందిన 3లక్షల మంది పాడి రైతులు సంఘాల ద్వారా విశాఖ డెయిరీకి పాలను ఉత్పత్తి చేస్తున్నారని వివరించారు. అటువంటి పాడి రైతుల ఆస్తులను పరిరక్షించి, ప్రోత్సహించాల్సిన విశాఖ డెయిరీ పాలకవర్గం తమ సొంత ఆస్తులను కూడబెట్టుకోవడానికి అనేక తప్పుడు మార్గాలను ఎంచుకొని వివిధ రూపాల్లో అవినీతికి పాల్పడుతోందని పేర్కొన్నారు. పాల ఉత్పత్తిదారులకు చెందిన ఆస్తులను కొద్ది మంది వ్యక్తులు తమ సొంతం చేసుకుంటున్నారని తెలిపారు. 2016లో రూ.1100 కోట్లు ఉన్న టర్నోవర్ 2020లో సుమారు రూ.2000 కోట్లు దాటిందని వివరించారు. ఇప్పుడు 2వేల కోట్ల టర్నోవర్ నుంచి నష్టాల బాటలో, అప్పులు వేటలకు తీసుకొచ్చారని అనేక ఆరోపణలు వ్యక్తమౌతున్నాయని తెలిపారు. ఈ తరహా అవినీతి, అక్రమాల ప్రయత్నాలను వెంటనే నిలిపివేయడానికి ప్రభుత్వం జోక్యం చేసుకొని సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్‌చేశారు.

ఉత్తరాంధ్ర జిల్లాల్లో 3లక్షల మంది రైతులు పాడిపై ఆధారపడి ఆవులను మేపుకొని తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. విశాఖ డెయిరీ,

మిగతా 2లో..

మౌలిక వసతుల కల్పనలో

సవాళ్లను అధిగమించే ప్రణాళిక

- వచ్చే 5ఏళ్లలో రూ.500కోట్లతో 253 రోడ్ల అభివృద్ధి
- తాగునీరు, యుజిడి పనులు వేగవంతం చేస్తాం
- నగరంలో గ్రీనరీ పెంచే చర్యలు
- ప్రపంచ బ్యాంకు సంస్థ ఐఎఫ్‌సి నుంచి రూ.వందలకోట్లు రుణం
- మీడియా ఇష్టాగోష్టిలో జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ (జివిఎంసి) కమిషనర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్ వినూత్న రీతిలో నగర అభివృద్ధిపై ప్రణాళికలతో ముందుకెళ్తున్నారు. కొత్త ప్రాజెక్టులు, పనులతో తన బ్రాండ్ ఇమేజ్ పెంచుకునే పనులను తీసుకోకుండా మౌలిక వసతులను కల్పించే క్రమంలో గ్యాప్స్‌ను పూర్తిచేసే ప్రణాళికకే తాను ప్రాధాన్యమిస్తానన్నారు. అందులో విశాఖ నగర ప్రజలకు అత్యంత కీలకమైన సేవలు రోడ్లు, తాగునీరు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థల పటిష్టత, స్వచ్ఛమైన గాలినందించే గ్రీనరీ, వార్డుల్లో లైట్ల విషయంలో ఇప్పటికే అందుతున్న సేవలను మరింత సమర్థవంతంగా చేపట్టే దిశగా ఆలోచనలు సాగిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. మంగళవారం సాయంత్రం తన చాంబర్‌లో తెలుగు, ఇంగ్లీషు మీడియాల ప్రతినిధులతో నిర్వహించిన ఇష్టాగోష్టిలో పలు కీలక అంశాలను

మిగతా 2లో..

పిల్లల పండగ అదిరెన్...

పాల్గొన్నారు. ఈ పోటీలలో పిల్లల్లో ఆలోచన రేకెత్తించే అంశాల్ని పోటీ అంశాలుగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాల వికాస్ ఫౌండేషన్ కార్యదర్శి నరవ ప్రకాష్, ఆసరా ఛారిటబుల్ సొసైటీ ప్రతినిధి శ్రీనాథ్, నాగేశ్వరరావు, కె.సుశీల, వై.మోదాంబికాదేవి, ఎం.ఎల్లాజీ, ఎం.గుణశంకర్, వై.సత్యనారాయణ, సంతోష్ పాల్గొన్నారు.

విశాఖ డెయిరీ అవినీతిపై విచారణ చేపట్టాలి

హెరిటేజ్, అమూల్‌లు ఇస్తున్న ధర ఏమాత్రం గిట్టుబాటుగా లేదని పేర్కొన్నారు. కనీసంగా ఆవుపాలకు లీటరుకు రూ.50, గేదె పాలకు లీటరుకు రూ.80 ఇవ్వాలి కానీ పాల డెయిరీల యాజమాన్యాలు ఆవు పాలుకు లీటరు దగ్గర మూడు రూపాయలు తగ్గించడం వలన పాడి రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని వివరించారు. పశుపోషణ వ్యయం విపరీతంగా పెరిగినప్పటికీ విశాఖ డెయిరీ యాజమాన్యం పాలసేకరణ ధరలు పెంచకుండా తగ్గించడం దుర్మార్గమని పేర్కొన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పాల ధరలను పెంచి పాడి రైతులను ప్రోత్సహించాల్సిన డెయిరీ యాజమాన్యాలు పాలసేకరణ ధరలను తగ్గించడంతో పాడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. గత రెండేళ్లుగా విశాఖ డెయిరీ పాడి రైతులకు బోనస్ ఇవ్వకుండా తీవ్ర దోహం చేసిందని పేర్కొన్నారు. ఈ సమస్యలపై అంసెబ్లీ చర్చించి పాడి రైతులకు నష్టం కలగకుండా విశాఖ డెయిరీలో జరుగుతున్న అవినీతిపైనా, పాడి రైతులకు తగ్గించిన పాలసేకరణ ధరలను వెంటనే పునరుద్దరించేలా చూడాలని విజ్ఞప్తిచేశారు. ఈ క్రమంలో విశాఖ డెయిరీ యాజమాన్యం చేసిన అనేక అక్రమాలను ఉదహరించారు.

సవాళ్లను అధిగమించే ప్రణాళిక

వెల్లడించారు.

రూ.500కోట్లతో నగర రోడ్ల అభివృద్ధి...

నగరంలో 3వేల కిలోమీటర్ల పొడవైన జివిఎంసి రోడ్లలో బాగా పాడైన రోడ్లు, మీడియం, బాగున్నవి ఇలా 3 కేటగిరీల్లో విభజన చేసి తీర్చిదిద్దే ప్రణాళిక వచ్చే 5ఏళ్లలో పూర్తిచేస్తామన్నారు. ఏటా రూ.100కోట్లు ఖర్చు చేసేలాగ 5ఏళ్లలో రూ.500కోట్లకు సంబంధించిన పనులను ఒకే కాంట్రాక్టర్‌కు ఒకే బిడ్‌గా ఇవ్వనున్నామని తెలిపారు ఇలా 253 కి.మీ పొడవైన ఈ రోడ్ల పనులను ఇండియన్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ (ఐఎఫ్‌సి) ప్రపంచ బ్యాంకుకు చెందిన సంస్థ నుంచి 14 రోడ్లను ఒక్కో రోడ్డు రూ.400 కోట్లతో అభివృద్ధి చేసేలాగ జివిఎంసి రుణం తీసుకుంటుందన్నారు.

తాగునీటి ప్రణాళిక..

విశాఖకు 450 ఎంఎల్‌డిల నీరు రోజుకు అవసరం కాగా 310 ఎంఎల్‌డి మాత్రమే ఇస్తున్నాం. నగరంలో మురళీనగర్‌లో లక్ష నీటి కుళాయిలకు నీటి మీటర్లు బిగించామని, నగరం అంతటా పెడితే నెలకు రూ.1750కోట్లు వస్తుందని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలో లోపాలు సరిచేయడం జివిఎంసికి పెద్ద సవాలుగా మారిందని చెప్పారు. అనకాపల్లి, భీమిలి పరిధిలో యుజిడి నిర్వహణ ఇప్పట్లో సాధ్యం కాదన్నారు. నగరంలో 3, 4, 5 జోన్‌లలో యుజిడి వ్యవస్థ ఉన్నా సరే, ఇక్కడ 95వేల ఇళ్లు వాటర్ కనెక్షన్లకు ముందుకు రావడం లేదని, పబ్లిక్ కుళాయిలనే ఆశ్రయిస్తున్నారని తెలిపారు. మరో ఏడాదిలో పబ్లిక్ ట్యాప్‌లను ఇక్కడ క్లోజ్ చేస్తామన్నారు. మల్కాపురం, గాజువాక జోన్లలో యుజిడి పనుల నిర్వహణ జరుగుతుందన్నారు. జోన్ 2 మధురవాడలో యుజిడి పనుల నిర్వహణకు ఐఎఫ్‌సితో ఒప్పందం చేసుకున్నామని, రూ.550కోట్ల రుణం (అమృత్ పథకంలో భాగంగా) రాబోతుందని, డిపిఆర్ కూడా ఆమోదించారని 2 నెలల్లో పనులు చేపడతామని వివరించారు.

26న కార్మిక, కర్షక ప్రదర్శనలో పాల్గొనండి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లోకనాథం

మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లోకనాథం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలపై ఈ నెల 26వ తేదీన దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసన ప్రదర్శనలలో కార్మిక వర్గం, రైతాంగం పాల్గొని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపల్లి లోకనాథం పిలుపునిచ్చారు. జగదాంబ సమీపంలోని సిఐటియు కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను దూకుడుగా అమలు చేస్తోందన్నారు. మన రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలకు మద్దతు తెలియజేయడం వల్ల కార్మిక వర్గానికి, రైతాంగానికి నష్టదాయకం అన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుతామన్న టిడిపి, జనసేన కూటమి ప్రభుత్వం, కాంట్రాక్ట్ కార్మికులను అక్రమంగా తొలగిస్తున్నా, పర్మినెంట్ కార్మికులను విఆర్ఎస్ పేరుతో బయటకి నెట్టేస్తున్నా చోద్యం చూస్తుందని విమర్శించారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించకపోతే, దానిని సెయిల్‌లో విలీనం చేయాలన్న ప్రజల డిమాండ్‌ను మోడీ దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. ప్లాంట్ భూములను అదానికి కట్టబెట్టే చర్యలు ఆపాలన్నారు. కార్మికులకు నష్టదాయకమైన లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించి, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, గత సమ్మె కాలపు డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఆటో, ముఠా, భవనిర్మాణ, చిరు వ్యాపారస్తులు, రవాణా రంగ కార్మికులకు ఉపాధి రక్షణ కల్పిస్తూ ఈఎస్ఐ, పిఎఫ్‌తో కూడిన సమగ్ర చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు, కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై 24వ తేదీన పాత గాజువాక జంక్షన్ నుంచి ఉదయం 10 గంటలకు ప్రదర్శన, 26న విశాఖపట్నం డిఆర్ఎం ఆఫీస్ నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు ప్రదర్శన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు, ప్రజలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిపిఎం ఫ్లోర్ లీడర్ బి.గంగారావు, మాజీ ఫ్లోర్ లీడర్ బొట్టా ఈశ్వరమ్మ, జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాస్, సిఐటియు జిల్లా కార్యదర్శి బి.జగన్ తదితరులు పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్‌లో రక్తదాన శిబిరం

రక్తదానం చేస్తున్న బ్యాంకు సిబ్బంది

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : కెనరా బ్యాంకు వ్యవస్థాపకులు అమ్మెంబల్ సుబ్బారావు 119వ జన్మదిన సందర్భంగా మంగళవారం స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో రెడ్ క్రాస్ సహకారంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. రీజనల్ హెడ్ మధుసూధన రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి శిబిరాన్ని ప్రారంభించారు. బ్యాంకు చరిత్ర, సేవలను తెలుపుతూ కస్టమర్ సేవలు మరింత మెరుగైన విధంగా అందించడంలో బ్యాంక్ ఇంకా ఎన్నో విధాలుగా ముందుకు పోతుందని మధుసూధనరెడ్డి తెలిపారు. స్థానిక శాఖల్లో కస్టమర్స్ మీటింగ్‌లో పాల్గొని పలువురు ఖాతాదారులను సన్మానించారు. కార్యక్రమంలో డివిజనల్ మేనేజర్స్ పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని శాఖలలో ఫౌండర్స్ డే వేడుకలు నిర్వహించారు. కస్టమర్లు పాల్గొని బ్యాంకు సేవలను కొనియాడారు.

ఇగ్నోలో 39వ వ్యవస్థాపక దినోత్సవం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : ఇందిరాగాంధీ జాతీయ విశ్వవిద్యాలయం (ఇగ్నో) 39వ వ్యవస్థాపక దినోత్సవాన్ని మంగళవారం ఇగ్నో ప్రధాన కార్యాలయంలోనూ, దేశ వ్యాప్తంగా ఉన్న ఇగ్నో ప్రాంతీయ కార్యాలయాలలోనూ ఘనంగా నిర్వహించారు. విశాఖపట్నం ఇగ్నో ప్రాంతీయ కేంద్రంలో సీనియర్ ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ గోనిపాటి ధర్మారావు మాట్లాడుతూ, 39 ఏళ్లుగా భారతదేశంలో దూరవిద్యకు మార్గదర్శనం చేస్తూ, ఉన్నత విద్యను సామాన్యులకు చేరువచేసినట్లు తెలిపారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా లక్షలాది విద్యార్థులకు తక్కువ ఫీజులతో ఉన్నత విద్యను అందించడంలో ఇగ్నో పాత్ర గణనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఇగ్నో ఉప సంచాలకులు డాక్టర్ ఇ.కృష్ణారావు, విశ్రాంత ఉప కుల సచివులు ఏ.ఎల్.పి. రావు, ఇగ్నో ఉద్యోగులు పాల్గొన్నారు.

23న శ్రీగౌరీ పరమేశ్వరుల ఊరేగింపు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : అల్లిపురం వెంకటేశ్వర మెట్టపై శ్రీ వెంకట గౌరీ శంకర గ్రంథాలయం ఆధ్వర్యాన శ్రీ గౌరీ పరమేశ్వరుల ఊరేగింపు ఈ నెల 23న నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయం అధ్యక్ష, కార్యదర్శులు పొలమరశెట్టి వెంకట శ్యామ్ కుమార్, పొలమరశెట్టి శ్రీను తెలిపారు. 77 సంవత్సరాలుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 23న జరిగే ఊరేగింపు కార్యక్రమంలో భాగంగా జబర్దస్త్ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు, డ్యాన్స్ బేబీ డ్యాన్స్, పులి వేషాలు, తప్పిట గుళ్ళు, కోలాట నృత్యాలు ఉంటాయని తెలిపారు.

IN THE HONOURABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE AT SRUNGAVARAPUKOTA
O.S.20/2024

Between :
Sri Sarasa Narasimha Rao ....Plaintiff
And
1.Smt. Rongali Revathi
2.Sri Rongali Nagaraju
3.Sri Avanigadda Yedukondalu
.....Defendants

Please Take notice to 3rd defendant Sri Avanigadda Yedukondalu,S/O late Narayana Murthy, R/O Visakhapatnam, as per the orders of the Honourable Court the above suit filed by the plaintiff against you and you are avoiding to receive the summons and therefore intimating through this public notice that the above suit stands posted to **27-11-2024** at Junior Civil Judge, Srungavarpukota, please attend personally or through your Advocate, at **10.30 A.M.** if not represented, the suit will be decided against you in your absence.

Sri J.S.Siva Ram
Advocate for plaintiff.
Vizianagaram

IN THE HONOURABLE COURT OF THE V ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION), AT VISAKHAPATNAM
O.S. No: 123/2024

Between:
Canara Bank rep by its Branch Manager, DCI Branch, Visakhapatnam. **...Plaintiff**
And:
M/s. Hayagriva Cell Point, Rep. by its Proprietor and another
...Defendants

NOTICE TO THE DEFENDANT S-1 AND 2

1) M/s. Hayagriva Cell Point, Rep. by its Proprietor Thattikota Rudra Prasad, S/o Late Ramachandar Rao, Hindu, aged: about 27 years, R/o D.No.29-2-50/1, Singh Hotel Jn, Near HP Gas Jail Road, Visakhapatnam- 20.
2) Thattikota Rudra Prasad, S/o Late Ramachandar Rao, Hindu, aged: about 27 years, R/o D.No.14-23-16/1, Ramajogipeta, Near Bharathi Hospital, Visakhapatnam-02.

Please take notice in the above suit filed by the Plaintiff to recover the amount covered by loan account and other incidental reliefs. In this regard, the Hon'ble Court has ordered notice to you both through this paper publication by way of substituted service. Therefore you both are hereby requested to appear before the Hon'ble Court either in person or through your counsel with your entire record at **10.30A.m on 09-12-2024,** failing which the matter will be decided exparte.

BY THE ORDER OF THE COURT
D.K.V.V.S.ASHWANI KUMAR
(Advocate for the Plaintiff)
D.No: 29-41-12,
Opp to District Court,
Visakhapatnam-20
Cell: 9032033945
Visakhapatnam
Dt.19-11-2024

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT ANAKAPALLE.
OS. 47/2018.

Between:
Boddeda Venkata Apparao. **... Plaintiff.**
And:
Yendredla Apparao and others **... Defendants.**

To:
Defendants 2 & 3
D2. Yendredla Visalakshi
W/o. Late Apparao,
H.NO 51-1-7/1, Nakkavanipalem,
Visakhapatnam 13.
D3. Attcha Hymavathi
W/o. Bhaskarreddy,
H.NO 51-1-7/1, Nakkavanipalem,
Visakhapatnam 13.

SUMMONS

Please take summons that the above O.S. posted to for your appearance on **26-11-2024** at about **10-30 A.M.** before the Honourable Court in person or through your advocate failing which the matter will be decided exparte.

M.JAYARAM
B.S.V.RAJUGOPAL
K.SANTOSH KUMAR
Advocates,
Anakapalle.
Anakapalle
Dt: 19-11-2024

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT ANAKAPALLE.
IA 116/2018 in OS. 47/2018

Between:
Boddeda Venkata Apparao. **...Petitioner.**
And:
Yendredla Apparao and others **... Respondents.**

To:
Respondents 2 & 3
R2. Yendredla Visalakshi
W/o. late Apparao,
H.NO 51-1-7/1, Nakkavanipalem,
Visakhapatnam 13.
R3. Attcha Hymavathi
W/o. Bhaskarreddy,
H.NO 51-1-7/1, Nakkavanipalem,
Visakhapatnam 13.

NOTICE

Please take notice that the above petition posted to for your appearance on **26-11-2024** at about **10-30 A.M.** before the Honourable Court in person or through your advocate failing which the matter will be decided exparte.

M.JAYARAM
B.S.V.RAJUGOPAL
K.SANTOSH KUMAR
Advocates,
Anakapalle.
Anakapalle
Dt: 19-11-2024

IN THE HONOURABLE COURT OF THE DISTRICT JUDGE - CUM-M.A.C.T AT VIZIANAGARAM
M.V.O.P. 261/2020

Between:
Bali Demudu ....Petitioner
And:
L.Balaji and another .....Respondents

NOTICE

Respondent No:1
R1: L.Balaji, S/o. Brahmana Patrudu, aged 30 years, Hindu, Driver of TATA ACE AP 31 TB 2571, Door No:51-10-19/3, Nakkavanipalem, Visakhapatnam.

Please take notice the above petitioner filed the above O.P. for grant of compensation on account of injuries sustained by him caused by the 1st respondent herein and the matter is posted to 26.11.2024 for your appearance before the above Honourable court personally or through an Advocate duly authorized by you. If you fails to appear before the above court on **26.11.2024 at 10:30 A.M.** the matter will be decided in your absence as per the records available on record.

U.V.RAJESH
Advocate for Petitioner,
Vizianagaram,
Cell:94403 09333.

మహారాజశ్రీ గౌరవనీయులైన అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కమ్ అదనపు చీఫ్ జుడిషియల్ మేజిస్ట్రేట్, గాజువాక
I.A.No. 8/2019 O.S. No. 331 / 2015

బిట్వీన్:
పెద్దు లక్ష్మి రాధిక . . . వాది
అండ్:
కొరుపోలు నారాయణరావ్ వగైరాలు . . . ప్రతివాదులు

ప్రతివాదులకు నోటీసు

(1) కొరుపోలు భవాని, W/o.నారాయణరావ్ R/at డో.నెం.5-77-33, పాతగాజువాక, విశాఖపట్నం-26.
(2) కొరుపోలు ఉమ, D/o.నారాయణరావ్ R/at డో.నెం. 5-77-33, పాతగాజువాక, విశాఖపట్నం-26.
(3) కొరుపోలు ధనకుమార్, S/o. నారాయణరావ్ R/at డో.నెం. 5-77-33, పాతగాజువాక, విశాఖపట్నం-26.

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా పైకేసులో ప్రతివాదులైనా మీ హాజరు నిమిత్తం **తే:04-12-2024** వాయిదా వేసినారు. కావున యీ ప్రకటన నోటీసుగా భావించి పై తేదీన పై కోర్టు వారి ఎదుట **ఉదయం గం. 10-30లకు** స్వయంగా గాని ప్లీడరు ద్వారా గాని హాజరై వాదనలు చేసుకోవలెను. లేనిచో పై కేసులో మీకు వాదన లేదని భావించి మీ పరోక్షమున తీర్మానించడమగును.

A.V.LENIN, Advocate
Road No. E, Chaitanya Nagar,
Gajuwaka, Visakhapatnam.
Cell : 9666108999

ఆరో రోజుకు మత్స్యకారుల రిలే దీక్షలు

ప్రజాశక్తి-భీమునిపట్నం :తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ మత్స్యకార ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జివిఎంసి జోనల్ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న రిలే దీక్షలు మంగళవారం నాటికి ఆరో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా మత్స్య కార నాయకులు గంటా నూకరాజు మాట్లాడుతూ, తీరంలో నిబంధనలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన హోటళ్లు, బార్ అండ్ రెస్టారెంట్లు, రిసార్ట్‌లను తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మత్స్య కార నాయకులు వి సత్యారావు, డి నాగరాజు, కె నరసింగరావు, ఎ నరసింగరావు, కొక్కిరి అప్పన్న పాల్గొన్నారు.

వెయిట్ లిఫ్టింగ్‌లో తేజశ్రీకి రజతం

ప్రజాశక్తి- సీతమ్మధార : 68వ ఎపి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అంతర్ జిల్లాల వెయిట్ లిఫ్టింగ్ పోటీలు, అండర్ -19 బాలిక విభాగంలో డాక్టర్ లంకపల్లి జూనియర్ కళాశాలకు చెందిన ఎంపిసి సెకెండియర్ విద్యార్థిని పి. తేజశ్రీ,45 కేజీల విభాగంలో రజత పతకాన్ని సాధించింది. గుడివాడ ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో ఈ పోటీలు జరిగాయి. రజత పతక విజేత తేజశ్రీని కళాశాల సెక్రెటరీ,కరస్పాండెంట్ డాక్టర్ జి.మధుకుమార్ అభినందించారు. కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కె.సోమేశ్వర్ రెడ్డి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జిఎస్‌కె.చక్రవర్తి, వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ వై.శ్రీనివాసరావు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బిఆర్ఎస్ లక్ష్మణరెడ్డి, మేజర్ టి.బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలపై ఇచ్చిన హామీ నెరవేర్చాలి

ప్రజాశక్తి -మధురవాడ : ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు, పల్లెల్లో మూడు సెంట్లు ఇంటిస్థలాన్ని ఇస్తామన్న హామీని నిలబెట్టుకుంటామని కూటమి నేతలు ప్రకటనను స్వాగతిస్తున్నామని, దీన్ని వెంటనే ఆచరణలో పెట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మరుపిళ్ల పైడిరాజు తెలిపారు. మంగళవారం నగరంపాలెం నుంచి స్వతంత్రనగర్ సచివాలయం వరకు ప్రదర్శన నిర్వహించి, 68, 69 వెల్ఫేర్ సెక్రటరీలు గోపాలకృష్ణ, తరుణ్‌లకు 186 వ్యక్తిగత దరఖాస్తులు అందజేశారు. సిపిఐ ఏరియా కార్యదర్శి వి సత్యనారాయణ, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎండి బేగం, ఎస్ త్రినాథ్, కె జగ్గాస్వామి, కె కుమార్ పాల్గొన్నారు.

ఆరిలోవ : అర్హులైన పేదలకు ఇళ్లపట్టాలు ఇవ్వాలని కోరుతూ, మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో ఆరిలోవ దుర్గాలమ్మ గుడి నుంచి ముస్తాఫా కాలనీ వరకు నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. సచివాలయం కార్యదర్శి బేగంకు వ్యక్తిగత దరఖాస్తులను అందజేశారు. కార్యక్రమంలో ఎ.దేవుడమ్మ, లక్ష్మణరావు, సిహెచ్ చక్రమ్మ, కాసుబాబు, పుష్పలత,రాజు పాల్గొన్నారు.

సకాలంలో అపార్ రిజిస్ట్రేషన్లు : డిఇఒ

ప్రజాశక్తి- ఆనందపురం : విద్యార్థుల అపార్ రిజిస్ట్రేషన్లను సకాలంలో పూర్తి చేయాలని డిఇఒ ప్రేమ్ కుమార్ ఆదేశించారు. మంగళవారం పెద్దిపాలెం నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సందర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు, హెచ్ఎంలు అపార్ నమోదుపై దృష్టిపెట్టాలన్నారు. దీనికిగాను మండలంలో ఒక ఆధార్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు

ఈ సందర్భంగా ఎఫ్ఎ 1,ఎఫ్ఎ 2 మార్క్స్ నమోదు, విద్యార్థుల డ్రాపోర్ట్ డ్రాప్‌పై సమీక్షించి, తగిన సూచనలు చేశారు. పదో తరగతి పరీక్షల యాక్షన్ ప్లాన్ పూర్తిస్థాయిలో ఆచరణలో పెట్టాలని ఆదేశించారు. సిలబస్‌లు పూర్తిచేసేందుకు పాఠశాలల పనివేళలను పెంచాలన్న ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి ఆదేశాల మేరకు మండలంలో ఒక జెడ్‌పి ఉన్నతపాఠశాలలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు తరగతులను నిర్వహించాలని ఆదేశించారు ఎంఇఒలు రవీంద్రబాబు, గంగరాజు, సిఆర్‌పిలు పాల్గొన్నారు

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని శొంఠ్యాంలో శివాలయం నుండి గుమ్మడివాని పాలెం వరకు రూ.10 లక్షలతో తారురోడ్డు పనులకు స్థానిక నేతలు మంగళవారం శంకుస్థాపన చేశారు. జెడ్‌పిటిసి, ఎంపిటిసి గ్రాంట్‌లు రూ. 8లక్షలతోపాటు స్థానిక పంచాయతీ నిధులు రూ.రెండు లక్షలు కలిసి రూ.పది లక్షలతో రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. నాయకులు కోరుకొండ మూర్తి, ఎల్ అచ్చిబాబు, బొద్దాపు గోవింద్, ముసలి నాయుడు, లెంక.రాంబాబు, విజయ్, అప్పలరాజు, వెంకటరావు, రామకృష్ణ, రాము, ఎర్రి నాయుడు పాల్గొన్నారు.

ప్రణాళికాయుతంగా ప్రజాసేవ చేయండి

• జివిఎంసి జోనల్ స్థాయి సమీక్షలో కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్

సమీక్షలో మాట్లాడుతున్న జివిఎంసి కమిషనర్ సంపత్ కుమార్

ప్రజాశక్తి -గాజువాక : జివిఎంసి గాజువాక జోన్ పరిధిలో అభివృద్ధి పనులను ప్రణాళిక యుతంగా చేపట్టి ప్రజలకు మెరుగైన సేవలను అందించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ సూచించారు. మంగళవారం శీలానగర్ లోని ప్రైవేటు హోటల్‌లో ఉన్నతాధికారులు, జోన్ పరిధిలోని అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాసమస్యల పరిష్కార వేదికకు ఒకే సమస్యపై ఫిర్యాదులు రిపీట్ కావడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల నిర్వహణలో జివిఎంసి యంత్రాంగం, అధికారులు, వార్డు కార్యదర్శుల వైఫల్యాన్ని ఇది స్పష్టం చేస్తోందన్నారు. సూక్ష్మపరిశీలన ద్వారా ఆయా సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రజా ఫిర్యాదులను నియంత్రించే దిశగా సంబంధిత అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ, దృష్టి సారించాలన్నారు. గాజువాక జోన్‌లో 768.8 కిలోమీటర్ల రోడ్ల అభివృద్ధిలో భాగంగా అవసరమైన చోట గ్రావెల్ రోడ్లకు తారురోడ్లను వేసే చర్యలను చేపట్టాలని ఆదేశించారు. యుజిడిలను పూర్తిచేసి, అంతర్గత రోడ్ల నిర్మాణాలను చేపట్టాలన్నారు. ఒకే చోట ఎక్కువ పాట్ హోల్స్ కలిగిన రోడ్లలో మరమ్మతులు చేపట్టకుండా, ఆ ప్రదేశంలో అవసరమైతే ఒక పొర రోడ్డును వేయాలని సూచించారు. గుర్తించిన ఖాళీ స్థలాల పరిరక్షణలో భాగంగా తక్కువ ఖర్చుతో పచ్చదనం అభివృద్ధి చేయాలని, శ్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాలు, వీధి దీపాలపై నిరంతర పర్యవేక్షణ జరపాలన్నారు. అక్రమ, అనధికార నిర్మాణాలపై ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్న నేపథ్యంలో ప్లానింగ్ కార్యదర్శులు, సంబంధిత అధికారులు, ఎన్ఫోర్స్మెంట్ బృందంతో కలిసి అరికట్టేలా చర్యలు చేపట్టాలని సిసిపి. ఎ.ప్రభాకర్ రావుకు కమిషనర్ ఆదేశించారు. గాజువాక పారిశుధ్య నిర్వహణలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, శానిటరీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సుందర విశాఖ నగరాన్ని శతశాతం నిత్యం పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు ప్రజారోగ్య అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారని కమిషనర్ తెలిపారు. సమీక్షలో ప్రధాన ఇంజనీర్ పి.శివ ప్రసాద్‌రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ నరేష్ కుమార్, ఎస్ఇ గోవిందరావు, సిపి. మీనాకుమారి, డిసిపి. రామ్మోహన్, ఇఇలు, ఎసిపిలు, ఆర్ఐలు, వార్డు ఎమినిటీస్, ప్లానింగ్, శానిటేషన్, వెల్ఫేర్, అడ్మిన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

క్రీడామైదానాన్ని అభివృద్ధి చేయాలని వినతి

ప్రజాశక్తి -ఆనందపురం: పాఠశాల ఆవరణలోని క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేయాలని విద్యార్థులతోపాటు వాకర్స్ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా స్థానిక హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్‌ను కలిసి విన్నవించారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ, ఉపాధి హామీ నిధులతో పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ డాక్టర్ జానకిని ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ సత్యనారాయణమూర్తి డిపిఒ శ్రీనివాస్, డిఇఒ ప్రేమ్‌కుమార్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఇ కె.చౌదరి, ఎంపిడిఒ డాక్టర్ వి.జానకి, తహశీల్దార్ శ్యాంప్రసాద్, ఎంఇఒలు రవీంద్రబాబు, గంగరాజు, పాఠశాల హెచ్ఎం కె.రామకృష్ణ పట్నాయక్, సర్పంచ్ చందక లక్ష్మీ సూరిబాబు, ఉప సర్పంచ్ బంటుబిల్లి రమణమ్మ, ఎంపిటిసి బంటుబిల్లి అప్పలస్వామి కొట్యాడ రమాదేవి రెడ్డిబాబు,నాయకులు మీసాల సత్యనారాయణ, కర్రోతు సత్యనారాయణ, కొట్యా డ సత్యమూర్తి, పిఇటి ప్రసాద్, భాస్కరరావు ముత్యాల నాయుడు పాల్గొన్నారు

ఘనంగా ఇందిరాగాంధి జయంతి

ప్రజాశక్తి -ములగాడ : జివిఎంసి 61వ వార్డు మల్కాపురం, ప్రకాష్‌నగర్, శ్రీహరిపురంలో పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కెవి.సూర్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఇందిరాగాంధీ జయంతిని నిర్వహించారు జివిఎంసి ఆసుపత్రిలో రోగులకు.పండ్లు, బిస్కెట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రజియా బేగం, ఎర్రయ్య, రమణ, శ్రీనివాసరావు, మున్నా, సబ్బవరపు శ్రీను, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్ : పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రామారావుపే లో ఇందిరా గాంధీ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మీసాల సుబ్బన్న ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందిరమ్మ ఈ దేశానికి చేసిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త కచ్చాల చినబాబు, నంగిన రమణ, కన్నూరు సత్యనారాయణ, రామారావు, అప్పారావు లు పాల్గొన్నారు

అనకాపల్లి : రాజ భరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశాభివృద్ధికి మాజీ ప్రధాని ఇందిరాగాంధీ బాటలు వేశారని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. ఇందిరాగాంధీ 107వ జయంతి సందర్భంగా మంగళవారం నెహ్రూ చౌక్ దగ్గర ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అనకాపల్లి ఇన్ఛార్జి మలపురెడ్డి కోటేశ్వరరావు, మాజీ ఎంపిటీసీ కాళ్ళ సత్యనారాయణ, పార్టీ నాయకులు తుట్టా రమణ,

అనకాపల్లిలో ఇందిరాగాంధీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

బోయిన భానుమూర్తి యాదవ్, సేనాపతి రాజు, కెవి మాణిక్యం, కట్టమూరి నూక అప్పారావు, మాడేపు నాయుడు, జి. గున్న బాబు, బి కిషోర్, బి బాల మురళి, ఆవాల రామారావు పాల్గొన్నారు.

ఎఎంఎఎల్ కళాశాలలో...

ఏఎంఎఎల్ కళాశాల ఆవరణలోని ఇందిరా గాంధీ విగ్రహానికి కళాశాల సూపరింటెండెంట్ పి అనురాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జయబాబు, వైస్ ప్రిన్సిపాల్ టి.నిరంజన్ కుమార్, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ జె.సామ్రాజ్యం, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు ఏ. సూరిబాబు బిఎంవిపి.నాయుడు పాల్గొన్నారు.

ఎంవిపి కాలనీ : మాజీ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ప్రియాంక దండి ఆధ్వర్యాన మద్దిలపాలెంలోని తెలుగు తల్లి విగ్రహం వద్ద ఇందిరా గాంధీకి నివాళి అర్పించారు.

నేరాలు ఘోరాలు

మేఘాద్రి రిజర్వాయర్‌లో యువకుడి మృతదేహం

ప్రజాశక్తి- పెందుర్తి : జివిఎంసి 94 వార్డు పురుషోత్తపురానికి చెందిన మనోజ్ ప్రీతం (19) మంగళవారం మేఘాద్రి రిజర్వాయరులో శవమై తేలాడు. స్థానికుల సమాచారంతో పెందుర్తి పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. సిఐ సతీష్‌కుమార్ తెలిపిన వివరాలివి. ఐటిఐ పూర్తిచేసిన. పురుషోత్తపురానికి చెందిన మనోజ్ ప్రీతం కొంతమంది స్నేహితులు దగ్గర అప్పు తీసుకున్నారు. విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో వారు వారిస్తారనే భయంతో ఆదివారం ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయారు. దీనిపై పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదైంది. మంగళవారం మేఘాద్రి రిజర్వాయర్‌లో మృతదేహం లభ్యంకాగా, పోస్టుమార్టానికి కెజిహెచ్‌కు తరలించామన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మనోజ్ ప్రీతం మరణానికి కారణాలు తెలియాల్సి ఉంది

10 కిలోల గంజాయితో ఇద్దరు అరెస్ట్

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో 10 కేజీల గంజాయిని రైల్వే పోలీసులు పట్టుకున్నారు. జిఆర్‌పి ఇన్‌స్పెక్టర్ సిహెచ్.ధనుంజయనాయుడు ఆధ్వర్యాన సబ్ ఇన్‌స్పెక్టర్ కె.శాంతారాం, ఆర్‌పిఎఫ్ ఎస్ఐ ఎం.ఎల్ మీనా సిబ్బందితో కలిసి విశాఖపట్నం రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాంలలో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఫారుక్కాబాద్‌కు చెందిన దీపాన్షు పరిహార్, గౌతం సింగ్ పరిహార్ గంజాయిని రవాణా చేస్తుండగా గుర్తించి 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.

జైలులో ఖైదీలకు గంజాయి సరఫరా చేస్తున్న
ఫార్మసిస్ట్ అరెస్ట్

ప్రజాశక్తి - ఆరిలోవ : కేంద్రకారాగారంలో ఖైదీలకు గంజాయి సరఫరా చేస్తున్న జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఫార్మసిస్ట్‌ను ఆరిలోవ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.సిఐ మల్లేశ్వరరావు తెలిపిన వివరాలివి. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఫార్మాసిస్ట్ కడియం శ్రీనివాసరావు, ఏడాదిగా విశాఖ కేంద్రకారాగారంలో ఫార్మాసిస్ట్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. రోజూ మాదిరిగానే మంగళవారం ఉదయం కేంద్రకారాగారానికి వెళుతుండగా, జైలు ప్రధాన ద్వారం వద్ద సాధారణ తనిఖీలో భాగంగా శ్రీనివాసరావు బ్యాగ్‌లోని లంచ్ క్యారేజీలో కొన్ని పొట్లాలను లభించగా,. వాటిని విప్పి చూడగా గంజాయి ఉన్నట్లు జైలు అధికారులు గుర్తించారు. జైలు పర్యవేక్షణాధికారి కిషోర్ కుమార్ ఫిర్యాదు మేరకు ఆరిలోవ పోలీసులు శ్రీనివాసరావుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుని వద్ద దొరికిన 90 గ్రాముల గంజాయిని సీజ్ చేశారు.

ఫిర్యాదు చేశాడని వ్యక్తిపై దాడి

ప్రజాశక్తి-ఆనందపురం: చెరువు ఆక్రమణపై ఫిర్యాదు చేశాడన్న అక్కసుతో సిర్లపాలెం గ్రామానికి చెందిన కోరాడ గౌరినాయుడుపై అదే గ్రామానికి చెందిన కొంతమంది దాడిచేసి గాయపరిచారు. అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాలివి. సిర్లపాలెం గ్రామానికి చెందిన కోరాడ గౌరినాయుడు ఇంటికి సోమవారం రాత్రి అదే గ్రామానికి చెందిన పిడగం రమేష్, చిన్నారావు అప్పలరాజు మరి కొంతమందితో వచ్చి కర్రలు, కత్తులతో దాడిచేసి గాయపరిచారని బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తలకు తీవ్రగాయాలైన గౌరి నాయుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు దాడిని అడ్డుకున్న బాధితుడు తల్లి చిలకమ్మ, అక్క సింహచలంపైకూడా దాడికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. అందిన ఫిర్యాదు మేరకు సిఐ చింతా వాసునాయుడు ఆధ్వర్యంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అవంతిలో గ్రాఫిక్స్‌పై వర్క్‌షాప్

ప్రజాశక్తి -తగరపువలస :స్థానిక అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం గ్రాఫిక్స్‌పై వర్క్‌షాప్ ప్రారంభించారు. ఐదు రోజుల పాటు నిర్వహించనున్న వర్క్‌షాప్‌ను ఉద్దేశించి ఎయు విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ ఎస్ నారాయణరావు మాట్లాడుతూ, ఇంజినీరింగ్ డ్రాయింగ్‌లో లైన్స్, స్కేల్స్ ఎలా నేర్చుకోవాలి, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి మురళీకృష్ణ, డైరెక్టర్ ఎ.చంద్ర శేఖర్, బేసిక్ సైన్స్ విభాగాధిపతి పట్నాయక్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ సురేష్, వర్క్‌షాప్ కోఆర్డినేటర్ జి.రాము, అధ్యాపకులు పాల్గొన్నారు

రేపు జాబ్ మేళా

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 21న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి టి చాముండేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ బి మురళీకృష్ణ తెలిపారు.ఈ జాబ్మేళాలో మిరాకిల్ సాఫ్ట్వేర్ సిస్టమ్స్, కల్యాణ్ జ్యుయలర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎస్కె ల్ అసోసియేట్స్ కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటార్వ్యులు నిర్వహిస్తారన్నారు. టెన్త్, ఇంటర్ ఏదైనా డిగ్రీ, ఎంబిఎ పూర్తి చేసిన నిరుద్యోగ యువత జాబ్మేళాను వినియోగించు కోవాలని కోరారు. ఎంపికైన వారు విశాఖ, గోపాలపట్నం, గాజువాక, అనకాపల్లి తగరపువలస, భోగాపురం, విజయనగరం ప్రాంతాల్లో ఉద్యోగం చేయాల్సి ఉంటుందన్నారు.

వీల్చైర్ అందజేత

వికలాంగునికి వీల్చైర్ అందజేస్తున్న సర్పంచ్ సంతోషి

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం తాటితూరు, కుమ్మరివీధికి చెందిన వికలాంగుడు ప్రసాద్కు పంచాయితీ సర్పంచ్ సిరిగుడి సంతోషి తన సొంత నిధులతో సమకూర్చిన వీల్చైర్ను మంగళవారం అందజేశారు.ఈసందర్భంగా సర్పంచ్ సంతోషిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ భర్త ఈశ్వరరావు, మాజీఉప సర్పంచ్ పతివాడ రాంబాబు, శాలివాహన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

సమస్యలపై జెడ్పి సిఇఒకు వినతి

ప్రజాశక్తి- ఆనందపురం: మండలంలోని వేములవలస పంచాయతీలో నెలకొన్న సమస్యలపై జిల్లా పరిషత్ సిఇఒ సత్యనారాయణమూర్తికి స్థానిక పంచాయతీ ఉపసర్పంచ్ కోరాడ నవీన్జ్ఞానేశ్వర్ మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఇళ్ల స్థలాల పంపిణీలో అవకతవకలు జరిగాయని, స్థానికులకు ముఖ్యంగా దళితులకు సరైన న్యాయం జరగలేదన్నారు. వేములవలస కూడలిలో ట్రాఫిక్ ఇబ్బందులతో వాహనదారులతోపాటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వర్షాకాలంలో ఇబ్బందికరంగా మారిన డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు. డిపిఒ శ్రీనివాస్, ఎంపిడిఒ జానకి, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఇ చౌదరి ఉన్నారు.

రోడ్డు పనుల పర్యవేక్షణ

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 13వ వార్డు ఆరిలోవ కాలనీ లక్ష్మీనగర్, గణేష్ నగర్ ప్రాంతాల్లో సిసి రోడ్డు పనులను మంగళవారం వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డులో ఇంకా పెండింగ్లో ఉన్న పనులపై జివిఎంసి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి, పూర్తిచేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో వైసిపి నాయకులు పిల్లి వీర్రాజు, గోపాల్, అప్పలనాయుడు పాల్గొన్నారు.

కెజిబివికి ల్యాప్టాప్ వితరణ

ల్యాప్టాప్ అందజేస్తున్న సుభాష్చంద్రబోస్

ప్రజాశక్తి-ఆనందపురం : మండలంలోని ఎల్వి పాలెం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయానికి మహాలక్ష్మి కల్చర్స్ అసోసియేషన్ అధినేత ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్ మంగళవారం ల్యాప్టాప్ను అందజేశారు. విద్యార్థినుల ఆన్లైన్ తరగతులకు ఉపయోగపడుతుందనే ఉద్దేశ్యంతో దీన్ని అందజేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా బోస్ను స్కూల్ కమిటీ చైర్మన్, సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో యువ నాయకులు కోరాడ వైకుంఠం, కాకర సురేష్కుమార్, కోఆప్షన్ సభ్యుడు బొద్దపు బంగారురాజు, కమిటీ చైర్మన్ కోరుకొండ శివాజీ, వైస్ చైర్మన్ బలిరెడ్డి అప్పన్న, సిబ్బంది పాల్గొన్నారు.

ఎపిలో ప్రకృతి వ్యవసాయ విధానం దేశానికే మార్గదర్శకం

● కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి డాక్టర్ దేవేష్ చతుర్వేది ప్రశంస

ప్రజాశక్తి -భీమునిపట్నం : రాష్ట్రంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలు దేశానికే మార్గదర్శకమని కేంద్ర వ్యవసాయశాఖ కార్యదర్శి డాక్టర్ దేవేష్ చతుర్వేది ప్రశంసించారు.మంగళవారం మండలంలోని మజ్జిపేట గ్రామంలో 18 దక్షిణాది రాష్ట్రాల వ్యవసాయ శాఖ కార్యదర్శులు, అధికారుల బృందసభ్యులతో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి,సాగుపద్ధతులపై అధ్యయనం చేశారు.కిషోర్, తదితర రైతులుఉమ్మడిగా 8.2 ఎకరాల్లో సాగుచేస్తున్న కాంపాక్ట్ బ్లాక్ను సందర్శించారు. ఒకటిన్నర ఎకరాల విస్తీర్ణంలో విత్తన గుళికలతో సాగు చేస్తున్న రబీ డ్రై సోయింగ్ డెమో విధానాన్ని పరిశీలించారు. అరటిలో పాలిక్రాపింగ్ మోడల్స్, ఎన్ పుట్స్ తయారీ కేంద్రం, స్టాక్ పాయింట్లను సందర్శించారు. ఘన, ద్రవ, జీవామృతాల తయారీ విధానాన్ని పరిశీలించారు. మామిడిలో అరటితో పాటు ఇతర అంతర పంటలను వేసిన పొలాలను పరిశీలించారు.మామిడి, కొబ్బరి, అరటి, టాపియోకా, ఒక్రా, పాలీ క్రాపింగ్ మోడల్, ప్రీ, మాన్సూన్ డ్రై సోయింగ్ క్షేత్రాలను పరిశీలించారు. అనంతరం స్వయం సహాయక సంఘాల సభ్యులు, రైతులతో పలు అంశాలపై మాట్లాడారు.వ్యవసాయంలో డ్రోన్ సాంకేతికతను ప్రదర్శించే కార్యక్రమం, ప్రకృతి వ్యవసాయ ఇన్ పుట్స్ ప్రదర్శన నిర్వహించారు క్షేత్రస్థాయి పర్యటనలో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ (పాలసీ అండ్ కో ఆర్డినేష న్) పేరిన్దేవి, ఎపి రాష్ట్ర వ్యవసాయ శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి బుడితి రాజ శేఖర్, రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్చైర్మన్ టి విజయ్కుమార్, ఆయిల్ సీడ్, క్రెడిట్ అదనపు కార్యదర్శులు మణిందర్ కౌర్ ద్వివేది, శుభా ఠాకూర్, డాక్టర్ ప్రకోప్ కుమార్ మేఘర్ధ, జాయింట్ సెక్రటరీ అజిత్ కుమార్ సాహు, ఎన్ఆర్ఎం, ఆర్ఎఫ్ఎస్ జాయింట్ సెక్రటరీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సాగులో డ్రోన్ పరిజ్ఞానం వినియోగంపై కేంద్ర బృందం పరిశీలన

పద్మనాభం: మండలంలోని కోరాడ గ్రామంలో కోరాడ లక్షణ అనే రైతు పొలంలో సేంద్రీయ వ్యవసాయ పద్ధతిలో పండిసున్న వరిపంటను కేంద్ర వ్యవసాయశాఖ కార్యదర్శి డాక్టర్ దేవేష్ చతుర్వేది నేతృత్వంలోని కేంద్రబృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వివిధ రకాల చిరుధాన్యాలు, ఇతర విత్తనాల ప్రదర్శనను తిలకించారు. మండల వ్యవసాయాధికారి ఎంవి.చలం ఉన్నారు.

చక్కని ప్రణాళికతో చదివితే విజయం తథ్యం

● విద్యాశాఖ ఆర్జెడి విజయభాస్కర్

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న విషయ నిపుణుడు

ప్రజాశక్తి-గాజువాక : చక్కని ప్రణాళికతో చదివితే విద్యార్థులకు అద్భుత విజయం వరిస్తుందనిఉత్తరాంధ్ర ప్రాంతీయ విద్యా సంచాలకులు బి. విజయభాస్కర్ అన్నారు. మంగళవారం బిసి రోడ్డులోని టిఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో గాజువాక పారిశ్రామిక ప్రాంత ప్రైవేట్ పాఠశాలల సంఘం (జిప్సా) ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్జెడి మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలకు మరో మూడు నెలలే ఉన్నందున వాయిదా వేయకుండా ఎప్పటిసబ్జెక్ట్లను అప్పుడే చదువుకోవడం, వాటిని నెమరు వేసుకోవాలని, అపుడే ఒత్తిడి దూరమై మంచి విజయం వరిస్తుందన్నారు.ఈ సందర్భంగా హిందీ సబ్జెక్టుకు సంబంధించి మింది హైస్కూల్ టీచర్లు పిఎవి రమణ, మధురిమ, సోషల్స్టడీస్కు సంబంధించి నరవ హైస్కూల్ శ్రీధర్ మాస్టారు వివరించారు.

కార్యక్రమంలో జిప్సా గౌరవాధ్యక్షులు పి భాస్కరరావు, అధ్యక్షుడు బి శ్రీనివాసరావు, కార్యదర్శి ఎస్.షణ్ముఖరావు, కోశాధికారి ఎం.బాబూరావు, సలహాదార్లు జగ్గారావు, మురళీ, జగన్, కార్యవర్గ సభ్యులు రాము, సత్యన్నారాయణ, వాసుదేవరావు, మౌళి, నాయుడు, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు, శరత్చంద్ర ఐఎఎస్ అకాడమీ ప్రతినిధులు పాల్గొన్నారు.

తొలగించిన కార్మికుల్ని విధుల్లోకి తీసుకోవాలి

సిఐటియు ఆధ్వర్యాన లేబర్ ఆఫీస్ వద్ద సెవెన్ హిల్స్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి-సీతమ్మధార : సెవెన్ హిల్స్ ఆసుపత్రి యాజమాన్యం తొలగించిన 38 మంది కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని విశాఖ జిల్లా హాస్పిటల్స్, నర్సింగ్హోం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రాజు డిమాండ్ చేశారు. మంగళవారం అక్కయ్యపాలెంలోని కార్మికశాఖ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో 30ఏళ్లుగా పనిచేస్తున్న 38 మంది కార్మికుల్ని తొలగించడం దుర్మార్గమన్నారు. మహిళా కార్మికుల పట్ల అక్కడ దురుసుగా ప్రవర్తిస్తున్నా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. దీనిపై తక్షణమే స్పందించి, తగు చర్యలు చేపట్టకుంటే ఆందోళన ఉధృతం చేసి, సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే యాజమాన్యానికి లేబర్ కమిషనర్కు ఫిర్యాదు చేశామన్నారు.

తాను మరణించి... నలుగురికి జీవన దానం

● బ్రెయిన్ డెడ్ వ్యక్తి మృతదేహానికి కలెక్టర్ హరేంధిరప్రసాద్ నివాళి

రామారావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి -గాజువాక/ ఆరిలోవ : తాను చనిపోతూ మరో నలుగురికి జీవనదానం చేశారు విశాఖకు చెందిన వ్యక్తి వాసిరెడ్డి రామారావు. వివరాలివి. ఈ నెల 17న దువ్వాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వాసిరెడ్డి రామారావు (57) తలకు తీవ్రగాయాలై అపస్మాక స్థితికి చేరుకున్నాడు. స్థానికులు కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి తరలించగా, మెదడులో తీవ్ర రక్తస్రావం అవుతుందని గుర్తించి, అతని ప్రాణాలు కాపాడడానికి వైద్యులు రెండు రోజుల పాటు శ్రమించారు. అయినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడకపోవడంతో సోమవారం బ్రెయిన్ డెడ్గా నిర్ధారించారు.

తర్వాత అవయవదానంపై రామారావు కుటుంబ సభ్యులకు, బంధువులకు అవగాహన కల్పించగా, వారు అంగీకారం తెలపడంతో జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో రామారావు శరీరంలో పనిచేస్తున్న ఊపిరితిత్తులు, గుండె, కిడ్నీలు, ఇతర అవయవాలను సేకరించి, జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం నలుగురికి కేటాయించారు. సేకరించిన అవయవాలను గ్రీన్ఛానల్ ద్వారా బాధితులకు చేరవేసి అమర్చారు. రామారావు చనిపోతూ మరో నలుగురు జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు.

మృతదేహానికి కలెక్టర్ ఘన నివాళి

తాను మరణిస్తూ, నలుగురు జీవితాల్లో వెలుగులు నింపిన రామారావు పార్థివ దేహానికి జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర్ ప్రసాద్ మంగళవారం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. జిఒ 95 ప్రకారం రామారావు మృతదేహానికి గౌరవ వందనం చేస్తూ ఘన వీడ్కోలు పలికారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రశంసా పత్రంతో పాటు అంతక్రియలకు రూ.పదివేలను అందించారు. ఈసందర్భంగా అవయవ దానానికి ముందుకు వచ్చిన రామారావుకు కుటుంబసభ్యులను, ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసిన వైద్యబృందానికి, అలాగే అవయవాల తరలింపునకు గ్రీన్ఛానల్ ఏర్పాటుచేసిన సిపి శంకబ్రత బాగ్చీ, పోలీసులకు కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రామారావు కుటుంబం స్ఫూర్తిదాయకం : కలెక్టర్

కుటుంబ పెద్ద దిక్కును కోల్పోయిన బాధలో కూడా మరో నాలుగు కుటుంబాలలో సంతోషం నింపాలన్న ఆలోచనతో రామారావు కుటుంబ సభ్యులు అవయవదానానికి ముందుకు రావడం స్ఫూర్తిదాయకమని కలెక్టర్ ఎంఎన్ హరేంధిర్ ప్రసాద్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ అవయవాల కోసం ఎదురుచూస్తూ దుర్భర జీవితాలను గడుపుతున్న నాలుగువేల మంది రోగులకు రామారావు కుటుంబం తీసుకున్న నిర్ణయం ఎంతో ధైర్యాన్నిస్తుందన్నారు. రోడ్డు ప్రమాద సమయంలో హెల్మెట్ ధరించకపోవడం వల్లే ప్రమాద తీవ్రత ఎక్కువై రామారావు మృతి చెందాడని, వాహనదారులంతా హెల్మెట్ధారణపై జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అవయవదానంపై విస్తృత ప్రచారంతో ప్రోత్సహిస్తున్న జీవన్దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబు కృషిని అభినందించారు.

అవయవదానంపై అపోహలు వీడాలి

అవయవదానంపై రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలతో చైతన్యవంతులైన ప్రజలు, ఇటీవల కాలంలో బ్రెయిన్డెడ్ అయిన రోగుల అవయవాలను దానం చేసేందుకు వారి కుటుంబసభ్యులు ముందుకు వస్తున్నారనిజీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబు అన్నారు. అవయవాల కోసం రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో రోగులు ఎదురుచూస్తున్నారన్నారు. అవయవదానంపై అపోహలను వీడి, బాధితుల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

26న మహాధర్నాను జయప్రదం చేయండి

గ్రామాల్లో రైతు, వ్యకాస, సిఐటియు నేతల విస్తృత ప్రచారం

పెదపాడులో రైతులు, కార్మికులతో మాట్లాడుతున్న నేతలు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని కోరుతూ ఈ నెల 26న అనకాపల్లి నెహ్రూ చౌక్ వద్ద జరుగు మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు పిలుపునిచ్చారు. మండలంలోని పెదపాడు గ్రామంలో మంగళవారం రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలతో వారు సమావేశమై 26న మహాధర్నాపై కరపత్ర ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సంకీర్ణ ప్రభుత్వం రైతులు, కార్మికుల సమస్యలను పట్టించుకోలేదన్నారు. కార్పొరేట్లకు తలొగ్గి సామాన్యులపై భారం వేస్తోందన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు, రైతు సంఘం నాయకులు బ్రహ్మాజీ, జనపరెడ్డి తిమ్మాపాత్రుని రాంబాబు, తర్ర గోవిందా, సత్యనారాయణ, వరలక్ష్మి, సముద్రాలు పాల్గొన్నారు.

పరవాడ : 26న మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం పరవాడ గ్రామంలో సమావేశాలు నిర్వహించి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ దారిలోనే రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం నడుస్తోందని, అవే విధానాలను అమలు చేస్తుందని తెలిపారు. కార్మికులకు నష్టమైన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. రైతులు పండించిన పంటకు ఉత్పత్తి ఖర్చు, కుటుంబ శ్రమ విలువకు మరో 50 శాతం కలిపి కనీసం మద్దతు ధర చట్టం చేయాలని, కౌలు రైతులకు యజమాని సంతకం లేకుండా గుర్తింపు కార్డులు, రుణ సౌకర్యం అమలు చేయాలని కోరారు. విశాఖ డెయిరీ తగ్గించిన ఆవు పాలు ధర వెంటనే పెంచాలని, రైతులకు బోనస్ చెల్లించాలని,

పరవాడలో కార్మికులతో మాట్లాడుతున్న గనిశెట్టి

వాలాబులో నినాదాలు చేస్తున్న గిరిజనులు

విద్యుత్తు సవరణ చట్టం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కర్రి నాయుడు, దూళి దేవుడు, పి వెంకట్రావు, పైల అప్పారావు, వై అప్పారావు, ముత్యాలు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దేవరాపల్లి : 26న మహా ధర్నా జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బిటి.దొర ఆధ్వర్యాన మండలంలోని వాలాబులో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ వామపక్ష ప్రభుత్వం తరహా దేశవ్యాప్తంగా రుణం విమోచన చట్టం చేయాలన్నారు. జిల్లాలో మూసేసిన సుగర్ ఫ్యాక్టరీలు వెంటనే తెరిపించాలని, గోవాడ సుగర్ ఫ్యాక్టరీ రైతులకు బకాయిలు చెల్లించాలని కోరారు. ఉపాధి హామీ కూలీలకు రూ.600 కనీస కూలి ఇవ్వాలని, 200 వందల రోజులు పని కల్పించాలని, పెరుగుతున్న నిత్యవసర ధరలు తగ్గించాలని, విద్యుత్ ట్రూ అప్ చార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాదల అప్పలస్వామి, కూడా ఈశ్వరరావు, కూడా దేవుడు, జత్త ఈశ్వరరావు, తామర్ల శంకరావు, మహిళలు పాల్గొన్నారు.

ఆటల పోటీల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-దేవరాపల్లి

జోనల్ స్థాయి ఆటల పోటీలలో పాల్గొన్న తెనుగుపూడి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు పతకాల పంట పండించారు. నవంబర్ 14 నుంచి 16 వరకు విజయనగరం జిల్లా కొప్పెర్ల గురుకుల పాఠశాలలో ఈ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో పాఠశాల నుంచి 40 మంది విద్యార్థులు వివిధ క్రీడలలో పాల్గొని భారీ స్థాయిలో విజయాలు సొంతం చేసుకున్నారు. సీనియర్స్ విభాగంలో ఖోఖో, కబడ్డీలో విన్నర్స్, హ్యాండ్ బాల్ రన్నర్స్‌గా, జూనియర్స్ భాగంలో ఖో ఖో విన్నర్స్, వాలీబాల్ రన్నర్స్‌గా నిలిచారు. నిలిచారు. సీనియర్స్ 400 మీటర్ల పరుగు పందెంలో సి.హెచ్.సూర్య కిరణ్ సిల్వర్ మెడల్ సాధించారు. 100 మీటర్లు పరుగు పందెంలో ఎస్.గౌరీ, మణిశంకర్, వినయ్ కుమార్ సిల్వర్, బ్రాంచ్ మెడల్స్‌ని సాధించారు. 200 మీటర్ల పరుగు పందెంలో ఎస్ గౌరీ మణిశంకర్ గోల్డ్ మెడల్ సాధించాడు. 400 మీటర్ల పరుగు పందెంలో, ఎస్ గౌరీ మణి శంకర్, ఆర్.తరుణ్ ప్రథమ, తృతీయ స్థానాలను సాధించారు. 800 మీటర్ల పరుగు పందెంలో ఆర్.తరుణ్ గోల్డ్ మెడల్ సాధించాడు. 1500 మీటర్లు పరుగు పందెంలో పదవ తరగతి విద్యార్థి బి.పార్థు బంగారు పతకం సాధించాడు. జూనియర్స్ లాంగ్ జంప్, జావెలిన్ త్రోలలో ఎన్.సాయి వరుసగా గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్స్ సాధించాడు. జూనియర్స్ 4ఔ100 మీటర్లు రిలే పోటీలలో జి .గౌరీ మణిశంకర్, బి.వినయ్, ఆర్.తరుణ్, ఎన్.సాయి బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయులు జి.తరుణేశ్వరరావు, ఎస్. నాగేశ్వరరావులను ప్రిన్సిపాల్ పి.రఘు, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ ఇరట నరసింహామూర్తి, మాజీ చైర్మన్ ఉల్లి శ్రీను ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

వికాస్ సొసైటీ సభ్యుల సమావేశం

ప్రజాశక్తి-చోడవరం : 71వ అఖిల భారత సహకార వారోత్సవాలలో భాగంగా మంగళవారం వికాస మ్యాక్స్ సొసైటీ ఆధ్వర్యంలో "మహిళలు, యువత, బలహీన వర్గాలకోసం సహకార సంఘాలు" అనే అంశంపై వికాస్ సొసైటీ సభ్యులతో వికాస కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈఓ వి.సుబ్రహ్మణ్యం, ఎండి కోన సరోజ, ఉపాధ్యక్షురాలు మజ్జి రమణమ్మ, అనకాపల్లి జిల్లా సహకార విద్యాశాఖాధికారి జి.సోమేశ్వరరావు మాట్లాడారు. పొదుపు ఆవశ్యకతను గుర్తించి అందరూ పొదుపు చేసుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్పస్వామి మహా సన్నిధానం

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని ఇరువాడకు సమీపంలో జిల్లా టిడిపి తెలుగు యువత జిల్లా అధ్యక్షులు పిబివిఎస్ఎన్ రాజు (బుచ్చిరాజు) ఆధ్వర్యాన ఆయన కార్యాలయం వద్ద స్వామి అయ్యప్ప మహా సన్నిధానం పూజ కార్తీక మాసం మూడోవ సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వేలాది భక్తుల తరలివచ్చారు. ఈ సందర్భంగా బుచ్చిరాజు మాట్లాడుతూ గత 18 ఏళ్లుగా స్వామి అయ్యప్ప మాలాధారణ చేస్తూ అయ్యప్ప స్వామికి పూజలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో స్వాములు, భక్తులు ,టీడీపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాప్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ 32వ వార్షికోత్సవం మంగళవారం మండలంలోని వెంకుపాలెం గ్రామంలో ఉన్న హృదయ శాంతి వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ వివిధ వర్గాలు వృద్ధులను వృష్టిలో పెట్టుకొని వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు దాడి వెంకటరావు మాట్లాడుతూ వృద్ధులకు ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా వైద్య సహకారం కావాలన్నా అందించడానికి తాము ఎప్పుడు సిద్ధమేనని హామీ ఇచ్చారు. సభ్యులు సత్యనారాయణ, విజయ్ కుమార్ దేవుడు నాయుడు, గణేష్, అజయ్ ప్రసాద్, ప్రసంగించారు. అనంతరం వృద్ధులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

మాట్లాడుతున్న ఉదయ్‌కుమార్

ప్రకృతి విపత్తుల సమయంలో జాగ్రత్తలపై మాక్ డ్రిల్

ప్రజాశక్తి-అచ్యుతాపురం : ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు చోటు చేసుకుంటున్నా ప్రమాదాల సమయంలో ప్రాణాలు పోకుండా కాపాడుకోవాలని ఎన్‌డిఆర్ఎఫ్ 10వ బెటాలియన్ కమాండర్ వైఎస్ సత్యనారాయణ చెప్పారు. కొండకర్ల ఆవ ఆవరణలో మంగళవారం ప్రకృతి విపత్తులు ప్రమాదాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సామాజిక చైతన్య అవగాహన సదస్సును నిర్వహించారు. ఈనెల 11వ తేదీ నుండి 27వ తేదీ వరకు కోస్తా తీర మండలాల పరిధిలోగల గ్రామాలు పాఠశాలలు, పరిశ్రమలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. తుఫాన్ సమయంలో ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, విపత్తు నివారణ, నిర్వహణపై చేయకూడనివి, ఉరుములు, మెరుపు, దుమ్ము, వడగండ్ల వాన, కుంభవృష్టి, బలమైన గాలులు వీచునపుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్ ద్వారా అవగాహన కల్పించారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-చోడవరం : పెన్షనర్ల సమస్యలు ప్రభుత్వం సానుకూలతగా స్పందించి పరిష్కరించాలని అనకాపల్లి జిల్లా పెన్షనర్ల అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు సోమేశ్వరరావు అన్నారు. దుర్గా కళ్యాణ మండపంలో సోమవారం చోడవరం శాఖ పెన్షనర్ల సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటేషన్ రికవరీ 15 ఏళ్ల నుండి 12 ఏళ్లకు తగ్గించాలని, డిఎ ఏరియాస్ విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బిఎస్ఎల్ఎన్ శర్మ, చోడవరం శాఖ అధ్యక్ష కార్యదర్శులు దేవానందం, మురళి, ఉపాధ్యక్షులు టీవీ రమణ తదితరులు పాల్గొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణతో రిజర్వేషన్

ప్రజాశక్తి-వడ్డాది : స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో శిక్షణ పొందిన వారికి ఉన్నతి విద్యలోనూ, ఉద్యోగాల్లోనూ 3శాతం రిజర్వేషన్ సౌకర్యం ప్రభుత్వం కల్పించినట్లు స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ సోని అన్నారు. వడ్డాది ఎస్‌టిఎస్ స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో పూర్తిగా శిక్షణ పొందిన వారు భిన్న ప్రదేశాల్లో సహాయార్థం వాలంటీర్‌గా పని చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ గైడ్ చంద్రకళ, ప్రిన్సిపాల్ రాజ రాజేశ్వరి, స్కౌట్స్ కెప్టెన్ ఆరిపాక జగన్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు

పూడిమడక తీరంలో కలెక్టర్ పర్యటన

జెట్టీ నిర్మాణ స్థలం పరిశీలన

ప్రజాశక్తి-అచ్యుతాపురం

పూడిమడక సముద్ర తీరాన్ని కలెక్టర్ విజయకృష్ణన్ మంగళవారం సందర్శించారు. అక్కడ జెట్టి నిర్మించే స్థలాన్ని పరిశీలించారు. లైట్‌హౌస్ నుంచి పెద్దేరు వరకు కాలినడకన నడుస్తూ జెట్టి నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలం వివరాలను, జెట్టి ప్రతిపాదిత మ్యాప్ నిశితంగా పరిశీలించారు. జెట్టి నిర్మాణానికి ప్రతిపాదించిన సమయంలో సముద్రంలో 950 బోట్లుకు అనుకూలంగా నిర్మించాలని గతంలో ప్రతిపాదన చేశారని, ప్రస్తుతం కొత్తగా ప్రతిపాదనతో 600 బోట్లు మాత్రమే నిలుపుదల చేయటానికి అవకాశం ఉంటుందని, ఇవి సరిపోవని గ్రామ మాజీ సర్పంచ్ చేపల వెంకటరమణ, మత్స్యకారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గతంలో ప్రతిపాదించిన విధంగా 950 బోట్లుకు సరిపడేలా జెట్టి నిర్మాణం చేయాలని కోరారు. జెట్టికి వెళ్లడానికి రహదారి నిర్మాణంలో ముగ్గురికి చెందిన ఎకరా 50 సెంట్లు భూమి సేకరించారని, సంబంధిత రైతులకు 2013 చట్టం ప్రకారం పరిహారం చెల్లించటానికి ప్రభుత్వం సిద్ధంగా

జెట్టీ స్థలం మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

ఉందని చెప్పగా, ఎకరాకు 36 లక్షల రూపాయలు వస్తాదని, ఆ విలువ సరిపోదని మత్స్యకారులు స్పష్టం చేశారు. ఎకరా విస్తీర్ణం ప్రస్తుతం కోటి రూపాయల వరకు పలుకుతుందని, అందుకు ప్రత్యామ్నాయంగా పరిహారంతో పాటు భూమి కేటాయించాలని మత్యకార రైతులు కోరారు. త్వరలో రైతులకు పరిహారం చెల్లిస్తున్నట్లు చెప్పారు. ఈ పర్యటనలో మత్స్య శాఖ జాయింట్ డైరెక్టర్ ప్రసాద్ రావు, అనకాపల్లి ఆర్డీవో, మారిటైమ్ బోర్డు ప్రతినిధులు, విశ్వసముద్ర లిమిటెడ్ ప్రతినిధులు, గ్రామ మాజీ సర్పంచ్ చేపల వెంకటరమణ, చేపల తాతయ్య తదితరులు పాల్గొన్నారు.

కృష్ణంపాలెం ఎస్ఇజెడ్ నిర్వాసితులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-రాంబిల్లి : మండలంలోని కృష్ణంపాలెం గ్రామానికి చెందిన ఎస్ఇజెడ్ నిర్వాసితులను అన్ని విధాలా ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి జి.దేవుడు నాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన కృష్ణంపాలెం గ్రామాన్ని సందర్శించి స్థానికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్ఈజెడ్ పరిశ్రమల నిర్మాణం కోసం 2006లో ఈ గ్రామంలో రైతుల వద్ద భూములు, ఇళ్ళు తీసుకుని నేటికి 18 సంవత్సరాలు పూర్తయిన నేటికీ గ్రామ రైతులు సమస్యలను పరిష్కరించకపోవడం అన్యాయమన్నారు. భూ సేకరణ చట్టం ప్రకారం భూములు సేకరించిన ఏడు సంవత్సరాల కాలంలో పరిశ్రమలు నెలకొల్పకపోతే, తిరిగి ఆ భూములు నిర్వాసితులు తిరిగి ఇవ్వాలని చట్టం చెబుతుందని, కృష్ణంపాలెం గ్రామంలో సుమారుగా 300 రైతు కుటుంబాలకు పునరావాసం, ప్యాకేజీ కల్పించకపోవడంతో అనేక ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని వారికి పునరావాస కాలనీ నిర్మించి, పూర్తిస్థాయి ప్యాకేజీ అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే వాళ్ళ భూములు వాళ్లకు అప్పజెప్పాలని కోరారు. ప్రభుత్వం స్పందించకుంటే నిర్వాసితులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

సాగునీటి సంఘాలకు 4500 మంది ఓటర్లు

ప్రజాశక్తి-కశింకోట : కశింకోట మండలంలో 6 సాగు నీటి సంఘాలకు 4500 మంది ఓటర్లు ఉన్నట్లు తహశీల్దారు అడబాల శ్రీనివాసరావు తెలిపారు. కశింకోట పెద్ద కాలువ, కాశీ మదుం, ఉగ్గిని పాలెం గ్రోయన్, గొబ్బురు, పరవాడ పాలెం సాగు నీటి సంఘాలకు ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ బుధవారం విడుదల అవుతుందని, 23న ఎన్నకలు జరుగుతాయని చెప్పారు. ఎన్నికల కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు చెప్పారు.

బొడ్డేడ మురళిని సత్కరిస్తున్న మార్టూరు గ్రామస్తులు

బొడ్డేడ మురళికి సత్కారం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి సుంకరమెట్ట శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం నూతన చైర్మన్‌గా నియమితులైన బొడ్డేడ మురళిని అనకాపల్లి మండలం మార్టూరు గ్రామం భ్రమరాంబికా సహిత మల్లికార్జున స్వామి యువత స్వామివారి దర్శనం చేయించి అనంతరం సాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామం యువత ఏడువాకుల అప్పారావు, మత్తుర్తి నాగేశ్వరరావు, పేలూరి చిన్నారావు, కట్టోజు రాము, ఎదలవాడ మణికంఠ, ద్వారపూడి విష్ణు చారి, పేలూరి నూకరాజు, గులిమి సూరిబాబు, ఏడువాకల ప్రసాద్ పాల్గొన్నారు.

21న కార్పొరేషన్ల చైర్మన్లు ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-అనకాపల్లి : ఈనెల 21న కూటమి ప్రభుత్వంలో ఏర్పాటైన వివిధ కార్పొరేషన్ చైర్మన్‌ల ప్రమాణ స్వీకార మహోత్సవం అత్యంత వైభవంగా జరగనుందని టిడిపి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర గహ నిర్మాణ శాఖ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఇటీవల ప్రకటించిన రాష్ట్ర చైర్మన్ జాబితాలో అనకాపల్లి జిల్లాకి అత్యంత ప్రాధాన్యతనిచ్చారని పేర్కొన్నారు. ఈనెల 21వ తేదీన విజయవాడ గొల్లపూడి బీసీ భవన్ నందు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం జరుగుతున్నందున ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు పార్లమెంట్ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు పార్టీ ప్రజాప్రతినిధులు అభిమానులు హాజరుకావాలని కోరారు.

జివిఎంసి జోనల్ కార్యాలయం ఎదుట నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి : ప్రభుత్వాలు పాలకులు అధికారులు మారిన ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్టు ఉన్నాయని ప్రజా సంఘాల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. జీవీఎంసీ జోనల్ కార్యాలయం ముందు మంగళవారం బైఠాయించి నిరసన తెలియజేసి ఆఫీస్ ఇన్చార్జి ఆర్‌వో నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు డాక్టర్ చిన్నియాదవ్, ప్రధాన కార్యదర్శి ఆళ్ల ప్రవీణ్ కుమార్, ఆడారి బుచ్చిరాము, బొబ్బిలి గోవిందరాజులు, ముగడ అప్పారావు, కొల్లు సత్యారావు, చింత కృష్ణ, త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

వన భోజన మహోత్సవం

ప్రజాశక్తి-సబ్బవరం : మండలంలోని మల్లునాయుడుపాలెం గ్రామంలో కొత్తవూరు గండి వారి, రావిపల్లి వారి కుటుంబాల మహిళలు కార్తీక మాసం సందర్భంగా మంగళవారం వనభోజనాలు ఏర్పాటు చేశారు. పెద్దలు ఆహ్వానం మేరకు వైసిపి పెందుర్తి నియోజకవర్గం నాయకులు గండి రవికుమార్ దీనికి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడ జరిగిన భారీ అన్నసమారాధనను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బోను దేముడమ్మ గంగునాయుడు, వైసిపి నాయకులు యడ్ల నాయుడు, మొగలిపురం ఉప సర్పంచ్ సిరపరపు వాసు, గండి త్రినాధరావు, రావిపల్లి అనీష్, గండి సత్తిరాజు, గండి రవికుమార్ యువ సైన్యం పాల్గొన్నారు.

భోజనాలు వడ్డిస్తున్న వైసిపి నేత గండి రవికుమార్

బహిరంగ మలవిసర్జన సామాజిక దురాచారం

అనకాపల్లి కలెక్టరు విజయ కృష్ణన్

ప్రజాశక్తి-అనకాపల్లి

బహిరంగ మల విసర్జన సామాజిక దురాచారమని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకొని, బహిరంగ మలవిసర్జన నివారించాలని సూచించారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కలెక్టరు కార్యాలయంలో పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బహిరంగ మలమూత్ర విసర్జన, అపరిశుభ్ర వాతావరణం వల్ల నీరు కలుషితమై డయేరియా వంటి వ్యాదులు ప్రబలి ఆరోగ్యం దెబ్బతింటుందని తెలిపారు. ఆర్‌డబ్ల్యుఎస్ జిల్లా అధికారి ఎఎస్ఎ.రామస్వామి మాట్లాడుతూ ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవంలో భాగంగా హమారా సౌచాలయ్ -హమారా సమ్మాన్ నినాదంతో ప్రచారాన్ని డిసెంబర్ 10 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కొత్త మరుగుదొడ్ల మంజూరు కోసం లబ్ధిదారులను గుర్తించేందుకు సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమశాఖ ప్రోజెక్టు డైరెక్టరు కె.అనంతలక్ష్మి, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీరింగు సిబ్బంది పాల్గొన్నారు.

తుమ్మపాలలో..

అనకాపల్లి : అనకాపల్లి మండలం తుమ్మపాల మేజర్ పంచాయతీలో మంగళవారం మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా హైస్కూల్ విద్యార్థులు, గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇద్దరు శానిటేషన్ వర్కర్లను గ్రామ సర్పంచ్ తట్ట పెంటయ్య నాయుడు, గ్రామ పంచాయతీ ఈవో మల్ల సత్య ప్రసాద్ సత్కరించారు. కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు కోన అప్పారావు, వార్డ్ మెంబర్లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

స్కావెంజర్స్‌ను సత్కరిస్తున్న తుమ్మపాల సర్పంచ్, ఇఒ

చోడవరం : వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా మండల పరిషత్ ఆధ్వర్యంలో ర్యాలీ, సదస్సును నిర్వహించారు. వరల్డ్ టాయిలెట్ డే పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం పారిశుధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ గాడి కాసులమ్మ, ఎంపీడీవో శ్రీఆంజనేయులు, ఇఒపిఆర్‌డి మహేష్, వైస్ ఎంపీపీ పైన కుమారీశ్వరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కశింకోట : మండలంలో బయ్యవరం సచివాలయం వద్ద జరిగిన ప్రపంచ మరుగు దొడ్ల దినోత్సవంలో పంచాయతీ విస్తరణ అధికారి వెంకటలక్ష్మి మాట్లాడారు. గ్రామ కార్యదర్శి బాబురావు సమాకుర్చన సాలువలతో పారిశుధ్య కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం శివ కుమారి, ఆశా, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

నక్కపల్లి : ప్రపంచ మరుగుదొడ్లు దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎంపీడీవో డి సీతారామరాజు, జేఈ నాగభూషణం ఆధ్వర్యంలో సచివాలయాల వద్ద మరుగుదొడ్ల వాడకం పై అవగాహన కల్పించారు. పలు సచివాలయాల్లో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లను సర్పంచ్ లు, అధికారులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేంపాడు సర్పంచ్ నూకరత్నం, డిఎల్ పురం సర్పంచ్ కిల్లాడ కృష్ణ, నాయకులు అప్పలరాజు, మణి రాజు, వెలుగు ఏపీఎం శ్రీనివాస్ పాల్గొన్నారు.

నాతవరం : ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులను సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ విస్తరణ అధికారి ఎన్ వి ఎస్ ఎస్ మూర్తి, మండల పరిషత్ ఏవో పి పార్థసారథి, సీనియర్ సహాయకులు ఎంవివి ప్రసాద్, సర్పంచ్ రాణి, హౌసింగ్ ఏఈ పి.జోగారావు పంచాయతీ కార్యదర్శి ఎల్.శేషు తదితరులు పాల్గొన్నారు.

రావికమతం : ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మండలంలోని గర్నికం, కవగుంట గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యదర్శి స్వామి, రాజబాబు, గ్రామ పెద్దల సమక్షంలో అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గర్నికం పంచాయతీ కార్యదర్శి ఎస్. ఏ.స్వామి, సచివాలయ హెచ్.సి సి హెచ్ఓ శ్యామసుందర్ , ఏఎన్ఎమ్ వరలక్ష్మి, పాల సంఘం సొసైటీ అధ్యక్షుడు, గ్రామా టిడిపి నాయకులు కేసంశెట్టి శ్రీనుబాబు, కేజీబీవీ పాఠశాల చైర్మన్ కొలిమల జగన్నాథం, విఆర్ఓ ప్రసాదు, విఆర్పి గణేశు పలువురు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను సత్కరిస్తున్న విశాఖ కలెక్టర్

అందరి సహకారంతోనే స్వచ్ఛభారత్ సాకారం : విశాఖ కలెక్టర్

ఆనందపురం : ప్రత్యేక ప్రణాళికలు, అందరి సహకారంతోనే స్వచ్ఛభారత్ సంపూర్ణ సాకారమౌతుందనిజిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ అన్నారు. మంగళవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా స్థానికజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ పంచాయతీవారీగా స్వచ్ఛభారత్‌కు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, దానికి విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, ప్రజల భాగస్వామ్యం కావాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో మౌలిక వసతులు, మరుగుదొడ్లను పరిశీలించారు. ప్రలువురు పారిశుధ్య కార్మికులను కలెక్టర్ సత్కరించారు. చదువుతోపాటు ఆటలపోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.

పద్మనాభం : ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా పెంట గ్రామంలో చేతుల శుభ్రత, మరుగుదొడ్ల ఆవశ్యకతపై సర్పంచ్ బోధల పావని ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, గామ ప్రజలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు స్థానిక పారిశు ధ్య కార్మికుడు రేవిడి శివన్నారాయణను ఎంపిడిఒ ఎం.విజయకుమార్, ఇఒపిఆర్‌డి మీనాకుమారి, పంచాయతీ సెక్రటరీ శివప్రసాద్ దుశ్శాలువాతో సత్కరించారు. నిత్యావసర సరుకులు అందజేశారు.

గొలుగొండ : జాతీయ మరుగుదొడ్ల దినోత్సవాన్ని మంగళవారం గొలుగొండలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మేరీరోజ్ ఆధ్వర్యంలో కార్యాలయంలో పంచాయతీ స్వీపర్లను సన్మానించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యుత్ స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలి

దేవరాపల్లిలో ప్రశ్నించిన సిపిఎం నేత వెంకన్న

ప్రజాశక్తి-దేవరాపల్లి : విద్యుత్ స్మార్ట్ మీటర్లును ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి వెంకన్న పిలుపునిచ్చారు. మండల కేంద్రం దేవరాపల్లిలో మంగళవారం స్మార్ట్ మీటర్లు బిగిస్తున్న వెంకన్న ఆధ్వర్యాన స్థానికులు ప్రశ్నించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ దేవరాపల్లిలో దొంగ చాటున స్మార్ట్ మీటర్లు బిగించాడాన్ని తప్పు బట్టారు. రాష్ట్రంలో మొదటి స్మార్ట్ మీటర్ విశాఖలో ఏర్పాటు చేసి తర్వాత రాష్ట్రం మొత్తం అమలకు ప్రభుత్వం పూనుకుందన్నారు. స్మార్ట్ మీటర్ల బిగిస్తే పగలుగొట్టాలని ఎన్నికల ముందు నారాలోకేష్ పిలుపు నిచ్చారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక టిడిపి కూటమి ప్రభుత్వం శరవేగంగా స్మార్ట్ మీటర్ల బిగింపునకు పూనుకుందని తెలిపారు. స్మార్ట్ మీటర్లు బిగిస్తే మొబైల్ రీచార్జ్, టివి డిష్ మాదిరిగా విద్యుత్‌కు కూడా రీ ఛార్జి చేసుకోవాల్సి ఉందని, డబ్బులుంటేనే ఇక ఇంట్లో లైట్లు వెలుగుతాయని, రీఛార్జ్ చేయక పోతే చీకట్లోనే మగ్గి పోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు. వ్యవసాయ పంపు సెట్లుకు మాత్రమే మీటర్లు బిగిస్తామని ముందుగా ప్రభుత్వ ప్రకటించిందని, ఇప్పుడు గృహాలకు కూడా బిగించడం దారుణమన్నారు. ఈ స్మార్ట్ మీటర్లు ప్రక్రియ పూర్తి అయితే ధళితులు, గిరిజనులు ఉచిత విద్యుత్ పోతుందని, అందుకే ప్రజలు స్మార్ట్ మీటర్లు బిగింపును అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

స్మార్ట్ మీటర్ చూపిస్తున్న వెంకన్న తదితరులు

సాహితీమిత్రుల ఆధ్వర్యాన కవి సమ్మేళనం

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి సాహితీ మిత్రుల ఆధ్వర్యంలో మంగళవారం సాహితీ సమావేశం నిర్వహించారు. దీనికి ప్రముఖ కథారచయిత, సంస్థ కన్వీనర్ గొంతిన రంగబాబు అధ్యక్షత వహించారు. డాక్టర్ యిమ్మిడిశెట్టి చక్రపాణి అనకాపల్లి సాహితీ మిత్రులు సాధించిన విజయాలకు అభినందనలు తెలిపారు. ప్రముఖ రచయిత్రి. పి.అమరజ్యోతి కవిసమ్మేళనం నిర్వహించారు. అనంతరం గ్రంథాలయాధికారి కవులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయాధికారి ఎమ్.రామారావు, బళ్ళా నాగభూషణం, సీనియర్ రచయిత మాధవీ సనారా, సాహితీ మిత్రులు రాజా గణేష్, భీశెట్టి అనంతరావు, జి.ఎల్.ఎన్.శాస్త్రి, డాక్టర్ చక్రపాణి, కర్రి మల్లీశ్వరి, జి.ఎస్.కె.సాయిబాబా, కోరాడ అప్పలరాజు, వజ్రపు త్రినాథరావు, బుద్ధ వీరునాయుడు, ఆర్.వి.ఎల్.గాయత్రి, గుడిమెట్ల దేవరకొండ లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

మాతృభాషను కాపాడుకోవాలి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : మాతృభాష తెలుగును కాపాడుకోవాలని పూర్వపు మండల విద్యాశాఖ అధికారి శిష్టల తమ్మిరాజు పిలుపునిచ్చారు. అచ్చుతాపురంలో మండల వికలాంగుల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం తెలుగుకు వెలుగునిద్దాం అనే అంశంపై అవగాహన సదస్సును తెలుగు సంరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు పాఠశాలల్లో తెలుగును మరిచిపోయే విధంగా విద్యా విధానం మారిపోయిందన్నారు. తెలుగు భాషను ప్రతి ఒక్కరు నేర్చుకోవాలనేది ఉద్యమంగా ముందుకు సాగాలని కోరారు. ఈ సదస్సులో అనకాపల్లి ఏఎంఏఎల్ కళాశాల ప్రొఫెసర్ సత్యనారాయణ, హిందూ దినపత్రిక పాత్రికేయురాలు మాలతి, జాతీయ అవార్డు గ్రహీత పిఎస్‌టి పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-పరవాడ : తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లంకెలపాలెం పరిధి గంగిరెడ్ల కాలనీలో క్లస్టర్ ఇంచార్జ్, జివిఎంసి కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. టిడిపి సభ్యత్వం తీసుకొని ప్రమాద బీమా పొందాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు డి అర్జున్, పప్పల మూర్తి, శివ, గంగిరెడ్ల కాలనీ నాయకులు చంద్రరావు, అమ్మోరు, చిన్నారావు, పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు చేస్తున్న కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్

కొనసాగిన హైర్ బస్ డ్రైవర్ల నిరసన

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్ :స్థానిక ఆర్టీసీ డిపో నుండి నడుస్తున్న హైర్ బస్ డ్రైవర్లకు ఆరు నెలలగా జీతాలు ఇవ్వకపోవడంతో మూడు రోజులుగా నిరసన చేపడుతున్నారు. మంగళవారం మూడవరోజు నిరసన కొనసాగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ, బస్ ఓనర్లను జీతాలు అడుగుతుంటే పంట్టించుకో లేదని, జీతాలు చెల్లించ మని అడితే బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు దీనిపై డిఎం జోక్యం చేసుకొని సక్రమంగా జీతాలు చెల్లించని ఓనర్ల పై శాఖపరమైన చర్యలు తీసువాలని ఏపి హైర్ బస్ డ్రైవర్ల యూనియన్(సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు పి సత్యనారాయణ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు రుత్తల శంఖరరావు, అడిగర్ల రాజు డ్రైవర్లు కెఆర్ బాబు, ఎం.నానాజీ, ఎంఎ రాజు, ఎస్ఎన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

ప్రజాశక్తి మాడుగుల: విద్యార్థులలో నైపుణ్యతను గుర్తించి వారికి స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎస్ ఎస్ఎస్ ఐక్యూ ఏసీ విభాగం ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ సి వి ఎస్ ఎస్ శాస్త్రి తెలిపారు.మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు 76 మంది ఉద్యోగాలుగా నమోదు చేసుకోగా,వారికి రాత,మౌలిక పరీక్షలు నిర్వహించి 26 మందిని ఎంపిక చేశామని మరో 8 మంది షార్ట్ లిస్టులో ఎంపిక కాబడ్డారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి జయలక్ష్మి,పైడిరాజు,షర్మిలశ్రీ, ఆర్ వి రమణ మూర్తి,వి. అప్పలనాయుడు,బి.రాజు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎం రామ్ కుమార్, ప్రసాదరావు, నాగేశ్వరరావు,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

మాట్లాడుతున్న ఎస్పీ

ఎస్పి తుహిన్ సిన్హా

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: మాదకద్రవ్యాల అలవాటుకు యువత దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. యువతను మేలు కొల్పేందుకు అన్ని కళాశాలల్లో సంకల్పం కార్యక్రమం నిర్వహిస్తున్న నేపథ్యంలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం అల్లూరి సీతారామరాజు డిగ్రీ కళాశాలలో సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ, విద్యార్థులు, యువత సన్మార్గంలో నడిచి నప్పుడు వ్యక్తిత్వవికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్ మెరుగు పడి ఉన్నత లక్ష్యాలను సాధిస్తారన్నారు. మాదక ద్రవ్యాల వినియోగంతో యువత ఏవిధంగా చెడిపోతున్నారో వివరించి, వారిని తిరిగి సన్మార్గంలో నడిపేందుకు జిల్లా పోలీసుశాఖ "సంకల్పం" అనే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మత్తు పదార్థాలతో యువత శరీరం, నాడీ వ్యవస్థపై దుష్ప్రభావాన్ని ఏ విధంగా చేస్తుందో పవర్ పాయింట్ ప్రజెంటేషనుతో వివరించారు. ఒకసారి డ్రగ్స్ ను వినియోగిస్తే తరువాత బానిసలుగా మారడానికి ఎంతో సమయం పట్టదన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలతో పట్టుబడిన నిందితులకు గరిష్టంగా 20సంవత్సరాల వరకు శిక్ష విధిస్తున్నారని తెలిపారు.నేరస్తులుగా మారిన వారిపై పోలీసు నిఘా ఉంటుందని, వారు ఏ ఉద్యోగంలో చేరినా, విదేశాలకు వెళ్ళాలనుకున్నా పోలీసు వెరిఫికేషనులో వారి నేరచరిత బయటపడుతుందని,తద్వారా ఉపాధి, అవకాశాలు కోల్పోతారన్నారు. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండాలన్నారు.డ్రగ్స్ సరఫరాపై సమాచారం 93929 18196 ఫోన్, వాట్సాప్ ద్వారా తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం సబ్ డివిజన్ జి.ఆర్.ఆర్.మోహన్, డిగ్రీ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ ఎన్.కృష్ణ, నర్సీపట్నం టౌన్ ఇన్స్పెక్టర్ గోవిందరావు, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ, ఎస్సై రమేష్, డిగ్రీ కాలేజి లెక్చరర్లు పాల్గొన్నారు.

స్టేషన్లను తనిఖీలు చేసిన ఎస్పీ

నర్సీపట్నం టౌన్ : నర్సీపట్నం టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్లను జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఆకస్మికంగా తనిఖీలు చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల సమస్యలు తెలుసుకుని పరిష్కార దిశగా సహకరించాలన్నారు. గంజాయి అక్రమ రవాణా, నాటు సారా తయారీ పై పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించారు. ఆయన వెంట సబ్ డివిజన్ డీఎస్పీ జి.ఆర్.ఆర్.మోహన్, నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ, నర్సీపట్నం టౌన్ ఇన్స్పెక్టర్ గోవిందరావు, ఎస్సైలు రాజారావు, రమేష్ ఉన్నారు.

కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపిడివో సీతారామరాజు

ఆధార్ నమోదు కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి రెసిడెన్షియల్, ఉపమాక సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాలను మంగళవారం ఎంపిడివో డి సీతారామరాజు పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సచివాలయం, పాఠశాలలో ఆధార్ నమోదుకు నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపు ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సువర్ణ కుమారి, ఉపమాక పంచాయతీ సర్పంచ్ ప్రగడ వీరబాబు, తాతారావు, పంచాయతీ కార్యదర్శి జయప్రకాష్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

ప్రజాశక్తి-కోటఉరట్ల:మండలంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను స్థానిక తహసిల్దార్ తిరుమల బాబు ఆకస్మికంగా దాడులు నిర్వహించి మూడు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలించినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు పట్టుబడ్డ ట్రాక్టర్లకు ప్రభుత్వ నిబంధనల మేరకు జరిమానా విధిస్తామని తెలిపారు.

వరిలో తెగుళ్లపై అవగాహన ఉండాలి

ప్రజాశక్తి-కోటవురట్ల:ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన వరి చివరి దశకు చేరుకున్న సందర్భంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సరోజిని సూచించారు. చిన్న బొడ్డేపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, చివరి దశలో సోకే మాని పండు, రెల్ల రాల్చు తెగులుపట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తెగులు సోకిన పొలాలకు చేయాల్సిన సస్యరక్షణ పిచికారి మందులు గురించి రైతులకు వివరించారు. అదేవిధంగా రబీ సీజన్లో సాగు చేసే అపరాలు మినుము పెసలు అందుబాటులో ఉంచుతామని అవసరమైన రైతులు రైతు భరోసా కేంద్రాల వద్ద తెలియజేయాలన్నారు.

అపరిచితుల పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి-గొలుగొండ:అనుమానితుల పట్ల వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని కృష్ణదేవిపేట ఎస్సై తారకేశ్వరరావు సూచించారు. మంగళవారం పోలీస్ స్టేషన్లో స్థానిక వర్తక వ్యాపారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతీ షాపు నందు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరైనా అనుమానస్పదంగా వ్యవహరిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని చెప్పారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. మొబైల్ వాడకం పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. అకౌంట్లో డబ్బులు మాయమైతే వెంటనే 1930కి సమాచారం ఇవ్వాలని చెప్పారు.

సన్మానిస్తున్న అధికారులు

క్లాప్ మిత్రలకు సన్మానం

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట: స్థానిక సంపద తయారీ కేంద్రం వద్ద మంగళవారం ఈఓ లవరాజు ఆధ్వర్యంలో క్లాప్ మిత్రలకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడీఓ విజయలక్ష్మి, స్థానిక సర్పంచ్ సుంకర లక్ష్మి లు పారిశుధ్యం నిర్వహణపై అవగాహన కల్పించారు. క్లాప్ మిత్రల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామంలో పనిచేస్తున్న క్లాప్ మిత్రులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి విజయలక్ష్మి,సచివాలయ సిబ్బంది, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

కోటవురట్లలో బహుమతులు చూపుతున్న విద్యార్థులు

ప్రజాశక్తి -మునగపాక : జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో మంగళవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ పాఠశాలలలో బాలికలకు పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎల్వి రమణ పాల్గొన్నారు.

పరవాడ : స్థానిక శాఖ గ్రంథాలయం రికార్డ్ అసిస్టెంట్ కెవి లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వరలక్ష్మి పాల్గొన్నారు.

సబ్బవరం:స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి వి. శిరీష కుమారి ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు సందర్భంగా మహిళా దినోత్సవం నిర్వహించారు. డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ బి.సీతాలక్ష్మి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు పి.ప్రసాద్, పి.సూర్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కశింకోట :స్థానిక గ్రంథాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవంలో ఎంపిడిఓ వి.రవికుమార్ పాల్గొని మాట్లాడారు. స్టేట్ బ్యాంకు మేనేజర్ ఏ.మహాలక్ష్మి, గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్ కే.కవిత, గురుదేవ్ జీ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు నెల్లి గురుదేవజీ, శిష్ట అప్పారావు, గ్రంథాలయం అధికారి వరలక్ష్మి పాల్గొన్నారు.

కె.కోటపాడు:మండలంలోని చౌడువాడ శాఖ గ్రంథాలయంలో మంగళవారం మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు గ్రంథాలయ శాఖ అధికారి ఎం పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు.

అనకాపల్లి:స్థానిక శాఖవీధి ప్రభుత్వ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి కె. శ్రీనివాసరావు ఆధ్వర్యాన ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళి లర్పించారు. అనంతరం వికలాంగులకు దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో బల్లా నాగ భూషణం, మాజీ గ్రంథాలయాధికారి రామారావు పాల్గొన్నారు.

తుమ్మపాల శాఖ గ్రంథాలయంలో జరిగిన కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు గోవిందరావు, ప్రముఖ న్యాయవాది పిళ్లా హర శ్రీనివాసరావు, శారద సంస్కృతి స్కూల్ కరస్పాండెంట్ గాలి సత్య కుమార్, శేఖర్ పంతులు, గ్రంథాలయాధికారి కే శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట :స్థానిక శాఖా గ్రంథాలయంలో ఇందిరా గాంధీ చిత్ర పటానికి దిబ్బిడి జడ్పీ హైస్కూల్ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఒమ్మి అప్పారావు పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక జాజిమొగ్గల ఇంగ్లీష్ మీడియం హైస్కూల్, దిబ్బిడి జడ్పీ హైస్కూల్‌కు చెందిన సుమారు 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయ అధికారి వి.కృష్ణారావు పాల్గొన్నారు.

ఎంవిపి కాలనీ : ఎంవిపి కాలనీలోని శాఖా గ్రంథాలయంలో ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏకే హైస్కూల్ మహిళా టీచర్లు సత్య శ్రీ, పద్మ, సచివాలయ మెడికల్ సెక్రటరీ ఎస్ సుభాషిని, గ్రంథాలయాధికారి కేవీఏ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ఆనందపురం : స్థానిక శాఖా గ్రంథాలయంలో మంగళవారం మహిళా దినోత్సవం నిర్వహించారు. లైబ్రేరియన్ బివిఎస్ అప్పారావు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక సర్పంచ్ చందక లక్ష్మి, ఉపసర్పంచ్ బంటుపల్లి రమణమ్మ, స్కూల్ కమిటీ చైర్మన్ బంటుపల్లి లక్ష్మి, సిడిపిఒ శ్రీదేవి , సూపర్‌వైజర్ పివి రత్నం, సహిత ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

భీమునిపట్నం : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక శాఖా గ్రంథాలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. లైబ్రేరియన్ ఎస్ మహేష్ ఆధ్వర్యంలో పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు తగరపువలస అవంతి ఫార్మసీ కళాశాల గ్రంథాలయంలో వారోత్సవాలు నిర్వహించారు.ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంబివి రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి.ఉమాశంకర్, లైబ్రేరియన్ రమణ, విద్యార్థులు పాల్గొన్నారు

ములగాడ : మల్కాపురం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మహిళా దినోత్సవం నిర్వహించారు. ఎన్‌సిసి జిల్లా ప్రోగ్రాం అధికారి ఇపిఎస్.భాగ్యలక్ష్మి, జివిఎంసి హైస్కూల్ హెచ్ఎం అరుణకుమారి, త్రినాథపురం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రమణకుమారి, సెయింట్ ఆన్స్ కళాశాల ఎన్‌సిసి కార్యకర్త ఎస్తేరు పాల్గొని మాట్లాడారు.కవి కె. సత్తిరాజు, గ్రంథాలయాధికారి అజయ్ కుమార్ పాల్గొన్నారు.

నక్కపల్లి: మండలంలోని చినదొడ్డిగల్లు గ్రంథాలయ శాఖలో మంగళవారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ అధికారి జనార్దన్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంఈఓ వేమగిరి నూకరాజు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆమె జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు.

చీడికాడ:స్థానిక గ్రంథాలయం శాఖలో ఇందిరా గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు.లైబ్రేరియన్ ఎంఎస్ఎల్ జోగేశ్వరి విద్యార్థులకు చట్టాలపై వివరించారు.

కోటవురట్ల: గ్రంథాలయ అధికారి అప్పలనాయుడు ఈ సందర్భంగా విద్యార్థులతో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, కేజీబీవీ విద్యార్థులు పాల్గొన్నారు.

గొలుగొండ:గొలుగొండ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రాజుబాబు ఆధ్వర్యంలో రంగవల్లికల పోటీలు నిర్వహించారు.కేజీబీవీ ఉపాధ్యాయులు రమణమ్మ, విశ్రాంత గ్రంథ పాలకులు త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంట:రోలుగుంట శాఖా గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గ్రంథాలయాధికారి ఎస్.వరలక్ష్మి ఆధ్వర్యంలో విద్యార్థినీలకు రంగవల్లుల పోటీలు నిర్వహించారు. జెడ్పీ హైస్కూల్ డ్రాయింగ్ టీచర్ అరుణకుమారి, కొమరవోలు జెడ్పీ హైస్కూల్ టీచర్ ఉమా, కేజీబీవీ ఉపాధ్యాయులు రేవతి పాల్గొన్నారు.

మాడుగుల: కెజె పురం శాఖ గ్రంథాలయంలో మహిళ దినోత్సవం పురస్కరించుకొని మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటంకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం 9, 10 తరగతి విద్యార్థులకు గ్రంథాలయలపై వివరించారు.ఈ కార్యక్రమం గ్రంథాలయం సిబ్బంది వి.శృతి, విద్యార్థులు పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్: మహిళల్లో ప్రశ్నించే తత్వం రావాలని రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రేవతమ్మ హితవు పలికారు. 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో రేవతమ్మ మాట్లాడుతూ, కొంతమంది మహిళలు పదవుల్లోకి వస్తున్నా మగవాళ్ళ పెత్తనమే సాగుతుందన్నారు. అనంతరం జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కె. త్రిమూర్తులు మహిళలు పురుషుల కన్నా ఏమాత్రం తక్కువ కాదన్న గేయాన్ని ఆలాపించారు. గ్రంథాలయాధికారిణి పి.దమయంతి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం వద్దు

ప్రజాశక్తి -కోటవురట్ల:రెవెన్యూ సమస్యలు పరిష్కారం పట్ల నిర్లక్ష్యం వహించరాదని మాకవరపాలెం ఉపతహిసిల్దారు సోమశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ప్రధానంగా రీ సర్వే సమస్యల పట్ల నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. త్వరితగతిన వాటిని పరిష్కరించేందుకు సిబ్బంది చర్యలు చేపట్టాలన్నారు. పిజిఆర్ఎస్ ఫిర్యాదులు పెండింగ్ అంశంపై చర్చించారు. రీ సర్వే సమస్యలపై జరిగిన గ్రామసభల్లో సుమారు 777 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.30 వరకు పిజిఆర్ఎస్ ఫిర్యాదులు పెండింగ్లో ఉన్నాయన్నారు. మ్యూటిషన్ సమస్యలను ప్రత్యేకతను పరిష్కరించాలని సిబ్బందికి సూచించినట్లు తెలిపారు.

మేడివాడలో కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి -రావికమతం:మండలంలోని మేడివాడ హెల్త్ క్లినిక్ ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతమైంది . గ్రామానికి చెందిన పతివాడ ధనంజయ్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి ఆసుపత్రి విజయనగరం వైద్యులచే ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యులు ఎల్. వి రమణ 50 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అందులో 22 మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించారు. వీరిని శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి ఆసుపత్రికి బస్సులో తరలించారు.

ఉప ముఖ్యమంత్రికి ధన్యవాదాలు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ రాజాన వీర సూర్య చంద్రకు రాష్ట్ర వెలమ సంక్షేమ బోర్డు డైరెక్టర్గా జనసేన పార్టీ నుండి అవకాశం కల్పించినందుకుగాను ఆయన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను మంగళవారం మర్యాదగాపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. తన పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని ఈ సందర్భంగా సూర్యచంద్ర స్థానిక పాత్రికేయులకు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పవన్ కళ్యాణ్ సూచించారన్నారు.

తాగునీటి పైపును మరమ్మతు చేయాలి

ప్రజాశక్తి - చీడికాడ:మండలలోని కొనాం పంచాయతీ కొండ్లకొత్తూరు గ్రామంలో తాగునీరు సమస్యను పరిష్కారం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు డిమాండ్ చేశారు. తాగునీరు సమస్య పరిష్కారం చేయాలని రెండు సంవత్సరాల నుండి అధికారులకు అనేక రూపాల్లో చెప్పి ఆందోళన చేయడంతో గత నెలలో చిన కొనాం ట్యాంక్ నుండి నీరు ఇవ్వడం జరిగిందన్నారు. రెండు నెలలు గడవకముందే పైపులు లీక్ అవడంతో కలుషిత మైన నీరు వస్తుందన్నారు. ఈ నీళ్ల తాగడంతో వ్యాధులు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలలు నుండి అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

పంటలపై అవగాహన

ప్రజాశక్తి- మాడుగుల: మండలం లో తాటిపర్తి యూనిట్ లో మంగళవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రభీ లో పంటలు, విత్తనాలపై యూనిట్ ఇన్చార్జి గండి, శ్రీనివాసరావు తెలిపారు. రబీ డ్రైషోయింగ్ రైతులు వేయడంతో భూమిలో సూక్ష్మ జీవులు, కార్బన్,శాతం పెరిగి, భూమి గుల్లబారడం, పురుగులు తెగుళ్ళు తట్టుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు అధిక ఆదాయం చేకూరి జీవవైవిధ్యం పెరుగుతుందని తెలిపారు.

గిరిజన సాధికారతతో గ్రామాల అభివృద్ధి

ప్రజాశక్తి - మాడుగుల:గిరిజన సాధికారత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిధుల మంజూరు చేసి గిరిగ్రామాలు సంక్షేమం, అభివృద్ధికి చర్యలు చేపడుతుందని జిల్లా గిరిజన వసతి గృహాల సంక్షేమ అధికారిని నోడల్ ఆఫీసర్ వి.నాగ శిరీష అన్నారు. మంగళవారం మండలంలోని శంకరం, తాటిపత్తి గ్రామాలలో సర్పంచుల అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ వెనకబడిన గిరిజన గ్రామాలను కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. గిరిజన గ్రామాల్లో ఇల్లు, ఆరోగ్యం, విద్య, విద్యుత్, తాగునీరు వంటి సదుపాయాలు కల్పించడమే ఈ కార్యక్రమం ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజారామ్, ఎంపీడీవో కొంకి అప్పారావు, ఈవోపీఆర్డి కె.కరుణాకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు జాతీయస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ కే.శ్రీదేవి తెలిపారు. మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ, ఇటీవల కాకినాడలో జరిగిన అండర్ - 19 హాకీ పోటీల్లో అనకాపల్లి జిల్లా తరపు నుంచి కళాశాల విద్యార్థులు పూజిత, మణికంఠ, అనిల్, సత్య లు పాల్గొని మంచి ప్రతిభ కనబరచడంతో జాతీయ స్థాయిలో జరిగే టోర్నమెంట్ కు ఎంపికైనట్లు తెలిపారు. ఈ మేరకు ఎంపికైన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందితో కలిసి అభినందనలు తెలియజేశారు. ఇదే క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి, జాతీ స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

జాతీయ పోటీలకు ఎంపిక

నర్సీపట్నం టౌన్: నేషనల్ స్కూల్ గేమ్స్ వుషు టోర్నమెంట్కు ఇద్దరు క్రీడా కారిణులు ఎంపిక అయ్యారని ఉషు కోచ్ వ్యాపాడ ప్రియాంక తెలియజేశారు. స్థానిక జిల్లా పరిషత్ ప్రభుత్వ మెయిన్ స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న గండి జ్యోతి 55 కేజీలు, గురుకులం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సోషల్ వెల్ఫేరేలో 10వ తరగతి చదువుతున్న ముత్యాల పూజిత నేషనల్ స్కూల్ గేమ్స్లో పాల్గొంటున్నారన్నారు. గత నెల శ్రీకాకుళలో జరిగిన స్టేట్ ఎస్జిఎఫ్ వుషు పోటీలలో గోల్డ్ మెడల్ సాధించడంతో ఎంపిక అయినట్లు కోచ్ తెలిపారు. ఈ పోటీలు జమ్మూ కాశ్మీర్ లో ఈనెల 22 నుండి 26వరకు జరుగుతాయన్నారు.
విద్యార్థులు మెడల్స్ సాధించాలని గురుకులమ్ ప్రిన్సిపాల్ అనిమిరెడ్డి రాజేశ్వరి ఆకాంక్షించారు.

రోగులకు పాలు, పండ్లు పంపిణీ

ప్రజాశక్తి -కోటవురట్ల:జర్నలిస్ట్ అసోసి యేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జాఫ్) ఆధ్వర్యంలో 32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక విలేకరుల ఆధ్వర్యంలో మంగళవారం మాకవరపాలెం పిహెచ్సిలో వైద్యాధికారిణి శ్రీవిద్య, ఎంపీడీవో సీతామహాలక్ష్మి, స్థానిక ఎస్సై దామోదర్రావు చేతుల మీదుగా రోగులకు పాలు, పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా నిలుస్తున్న జర్నలిస్టుల సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో జాప్ సభ్యులు కోటి, అప్పలనాయుడు, శ్రీను, తాతాజీ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ:ఏఎల్.పురంలో మంగళవారం జాప్ యూనియన్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పిహెచ్సి రోగులకు పండ్లను ఎస్సై తారకేశ్వరరావు, పీహెచ్సి వైద్యాధికారి గాయత్రి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఎస్సై మాట్లాడారు.

నర్సీపట్నంలో శాంతి భద్రతలను కాపాడాలి

-మాజీ ఎమ్మెల్యే గణేష్

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలిస్తే రౌడీ రాజకీయాలు వస్తాయని ఎన్నికల ప్రచారంలోనే తాను చెప్పానని మంగళవారం స్థానిక మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ అన్నారు. నియోజకవర్గంలో శాంతి భద్రతలు కాపాడాలని, వైసిపి కార్యకర్తలను అధికార పార్టీకి చెందినవారు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని డీఎస్పీ మోహనకు స్థానిక డిఎస్పీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, నర్సీపట్నంలో హత్యాప్రయత్నాలు, హత్యలు పెరిగిపోతు న్నాయన్నారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అనుచరులే ఇలాంటి నేరాలకు పాల్పడుతున్నారన్నారు. ఇసుక దోపిడిలను ప్రశ్నించినందుకు వైసిపి నాయకులపై అక్రమ కేసులు పెట్టారన్నారు. గత ఐదు నెలల కాలంలో నర్సీపట్నం నియోజకవర్గంలో 250 కేసులు రికార్డు స్థాయిలో నమోదయ్యాయని చెప్పారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు నేరాలకు పాల్పడుతున్న అనుచరులను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు. స్పీకర్ అనుచరుల చేతిలో హతుడైన నాగేశ్వరరావు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని, భార్యకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. నర్సీపట్నం టౌన్లోనే సూర్యోదయంకు ముందే వైన్ షాపులు తెరుస్తున్నారని, మద్యం సేవించి ఆకతాయిలు రెచ్చిపోతున్నారన్నారు. పోలీసులు ఎక్కడికక్కడ పట్టణంలో గస్తీ ఏర్పాటు చేసి రౌడీల ఆగడాలు ఆపాలని విజ్ఞప్తి చేశారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గణేష్

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ చైర్మన్ తమరాన నాయుడు, మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, సీనియర్ నాయకులు రుత్తల యర్రాపాత్రుడు(బాబులు), రుత్తల వాసు, పెట్ల భద్రాచలం, అయ్యరక కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కర్రి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు మాకిరెడ్డి బుల్లిబాబు, శిరసపల్లి నాని, ఏఎంసి మాజీ చైర్మన్ రుత్తల సర్వేశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా విశాఖ బాలోత్సవం

నాటికను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

నాటికను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

విద్యార్థినులు సందడి

ఆంజనేయుడి వేషధారణలో..

గేయాన్ని ఆలపిస్తున్న విద్యార్థినులు